వాస్తవాలు పలుకు
# DD9 వార్త
TE TL/26/A2635
తెలుగు దినపత్రిక








హైదరాబాద్ | సంపుటి : 03 | సంచిక:91 | 13-08-2026 గురువారం | పేజీలు: 08 | వెల 3/-




## ములుగు జిల్లా అభివృద్ధికి మరింత వేగం

6

- సీఎం పర్యటనను విజయవంతం చేయాలి
- తాడ్వాయి సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు



2

## రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

- మేం టి హబు తెస్తే వారు అనుముల హబ్స్ దోపిడీ
- మరోసారి మాజీ మంత్రి కేటీఆర్ విమర్శలు

**హైదరాబాద్, ఆగస్ట్12:** ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకో ణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కిం గ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్లు ఎదగాలని, నిరు ద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్'ను నిర్మిస్తే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీరన్.. ఫ్యామిలీడ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు.



# ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో అసంతృప్తి

- మళ్లీ గులాబీ గూటివైపు చూపులు?
- అభివృద్ధి పనులు, నిధులపై ఆశించిన స్థాయిలో ఫలితం లేదన్న అసంతృప్తి
- పోచారం వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో చర్చ.. మరికొందరి పైనా ఊహాగానాలు

**హైదరాబాద్, ఆగస్టు 12:** బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల వ్యవహారం తెలంగాణ రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారింది. అధికార పార్టీలో చేరిన తర్వాత నియోజకవర్గాలకు భారీగా నిధులు వస్తాయని, పెండింగ్ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించిన కొందరు ఎమ్మెల్యేలకు ఆశించిన స్థాయిలో ఫలితాలు కనిపించకపోవడంతో అసంతృప్తి పెరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో మరికొందరు తిరిగి బీఆర్ఎస్ వైపు వెళ్లే ఆలోచనలో ఉన్నారన్న ఊహాగానాలు రాజకీయ వర్గాల్లో ఊపందుకున్నాయి.

మిగతా 2వ పేజీలో..

## గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించాలి: సీఎం రేవంత్ రెడ్డి



- ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర ఎత్తిపోతలు
- పెండింగ్ పరిహారాలు వెంటనే చెల్లించాలని అధికారులకు ఆదేశం
- గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం
- మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని స్పష్టం

**హైదరాబాద్, ఆగస్టు 12** గోదావరి జలాలను గరిష్ట స్థాయిలో వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లితో పాటు దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోసి సాగు అవసరాలకు వినియోగించాలని

మిగతా 2వ పేజీలో..



## కాంగ్రెస్ వి హత్యా రాజకీయాలు

- వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగేదాకా అండగా ఉంటాం
- కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి

2

**సిరిసిల్ల ఆగస్టు 12 :** పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చి న్యాయం జరిగేదాకా ఆ కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి ఘటనకు అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హత్యా రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. తమపై రాజకీయ విమర్శలు చేయవచ్చని, కేసులు పెట్టవచ్చని, కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం సమర్థనీయం కాదన్నారు. వెంకటేశం కుటుంబ పరిస్థితిని చూసి తీవ్ర భావోద్వేగానికి గురైన కేటీఆర్ ఆయన చిన్నారి కుమార్తె తన తండ్రి కోసం ఎదురు చూస్తూ మూడు రోజులుగా తినలేదని చెప్పడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మనసున్న ఏ మనిషికైనా కన్నీళ్లు రాక మానవు.. గుండె ద్రవించక మానదు అని కేటీఆర్ అన్నారు.

## కొత్త ఫ్యామిలీ సర్టిఫికెట్లకు ఈసీ నో

- ఓటరు జాబితా సవరణలో ఆమోదించబోమని స్పష్టీకరణ
- జీఓ 172 ప్రకారం మీసేవ ద్వారా జారీ చేసిన వాటికి అనుమతి లేదని వెల్లడి
- పాత విధానంలో తహశీల్దార్ విచారణతో పొందిన సర్టిఫికెట్లకు మాత్రం అంగీకారం

2






## భద్రాచలంలో గంజాయి కేసు నిందితుల అరెస్ట్.

- డీ-అడిక్షన్ సెంటర్‌కు తరలింపు..
- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- గంజాయి విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు
- డీఎస్పీ డిఎస్పీ యం. అరుణ్ కుమార్

5



7

## కష్టకాలంలో నేనున్నానంటూ అగ్ని ప్రమాద బాధితులకు జనసేన అండ..

- సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర వస్తువుల అందజేత..

## బీఆర్ఎస్ నిలదీస్తే గానీ సోయి రాదా



2

- ఏపీ ప్రభుత్వ అజెండాపై ఎందుకు నోరు మెదపలేదు?
- బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



2

## నీటి వాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

- వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం
- అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్
- మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



## హర్ ఘర్ తిరంగాతో ఉప్పొంగుతున్న దేశ భక్తి

- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**

**హైదరాబాద్, ఆగస్టు 12 :**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు పూర్తవుతున్న శుభసందర్భాన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా 'హర్ ఘర్ తిరంగా' వేడుకలను నిర్వహించుకుంటున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు స్పష్టం చేశారు. పాత బస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం నుంచి ప్రారంభమైన తిరంగా యాత్రలో యువత, ప్రజలు అశేష సంఖ్యలో పాల్గొని దేశభక్తిని చాటుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై కుటుంబ సమేతంగా మువ్వన్నెల జాతీయ జెండాను గర్వంగా, ఉత్సాహంగా ఎగురవేయాలని, తిరంగా యాత్రలో పాల్గొనాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. స్వాతంత్ర్య సమరయోధులు, సరిహద్దుల్లో ప్రాణాలర్పించిన వీర జవాన్ల అమూల్యమైన త్యాగాల పునాదులపైనే నేటి సగర్వ భారత్ నిర్మాణం జరిగిందని రామచందర్ రావు పేర్కొన్నారు. వికసిత్ భారత్ స్వప్నాన్ని సాకారం చేసుకునే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈనెల 14న ట్యాంక్ బండ్‌పై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించనున్న తిరంగా యాత్రను పవిత్రమైన దేశభక్తి కార్యక్రమలో రాజకీయాలకు అతీతంగా ప్రతి పౌరుడూ భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.

## ఎంఎస్ఎంఈ రంగాలు పురోగమించాలి

- **అప్పుడే దేశ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు**



**హైదరాబాద్, ఆగస్టు 12 :**

దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుండి నేటివరకు భారత్ ఎంతో ప్రగతి సాధించిందని, ముఖ్యంగా డిజిటల్ ఇండియా, సాంకేతిక అభివృద్ధి, పెట్టుబడుల సాధనలో దేశం మైలు రాళ్లను అధిగమించిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ఎన్.రామచందర్ రావు గుర్తు చేశారు. ఎస్‌వీపీ ఆధ్వర్యంలో బుధవారం ఇక్కడ నిర్వహించిన సైన్స్ ఫండ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. సైన్స్, శాస్త్రీయ ఆవిష్కరణల రంగానికి కూడా తగిన ఆర్థిక సహాయం అందించడం చాలా అవసరమని పేర్కొన్నారు. భారతదేశం అనేక రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా తనదైన ముద్ర వేసిందని, సైన్స్ రంగానికి కేవలం ప్రభుత్వం నుంచే కాక ప్రైవేట్ భాగస్వాముల నుంచి కూడా ఫండింగ్ పెరిగినప్పుడే నూతన ఆవిష్కరణలు, ఎంఎస్ఎంఈ రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని, తద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ మరింత దృఢపడుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న 4వ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలవడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని రామచందర్ రావు అన్నారు. ఇటీవల ప్రారంభించిన య□పీఐ విధానం ద్వారా నేడు ప్రపంచవ్యాప్తంగా జరిగే మొత్తం డిజిటల్ లావాదేవీలలో ఒక్క భారతదేశానిదే 40 శాతం వాటా ఉండటం మన సాంకేతిక రంగానికి నిదర్శనమని చెప్పారు. ఇటువంటి తరుణంలో ఎస్‌వీపీ వంటి సంస్థలు ముందుకు వచ్చి నూతన ఆవిష్కర్తలకు, స్టార్టప్‌లకు ఫండింగ్ అందించి ప్రోత్సహించడం అభినందనీయమని, ఇది దేశానికి మరింత ఉజ్జ్వలమైన ఆర్థిక భవిష్యత్తును అందిస్తుందని ఆకాంక్షిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్త ఫ్యామిలీ సర్టిఫికెట్లకు ఈసీ నో

**హైదరాబాద్, ఆగస్టు 12:**

తెలంగాణలో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ప్రక్రియలో కొత్తగా జారీ చేస్తున్న ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్ల చెల్లుబాటుపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) స్పష్టత ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం జులై 25న జారీ చేసిన జీఓ 172 ప్రకారం మీసేవ ద్వారా జారీ చేసే ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లను ఓటరు నమోదు, పరిశీలన ప్రక్రియలో గుర్తించలేమని తెలిపింది. ఈ మేరకు ఈసీఐ కార్యదర్శి నవీన్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి లేఖ రాశారు.

**రేషన్ కార్డుతో సమానంగా..**

గతంలో తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో విచారణ చేసి, సంబంధిత పత్రాలను పరిశీలించిన తర్వాత ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను జారీ చేసేవారని ఈసీఐ పేర్కొంది. అయితే జీఓ 172 ప్రకారం ముందస్తు విచారణ లేకుండానే రేషన్ కార్డు వివరాల ఆధారంగా మీసేవ ద్వారా రెండు రోజుల్లో సర్టిఫికెట్లు జారీ అవుతున్నాయని తెలిపింది. ఈ నేపథ్యంలో కొత్త సర్టిఫికెట్లను రేషన్ కార్డులతో సమానంగా పరిగణించాల్సి ఉంటుందని వివరించింది.

**పాత సర్టిఫికెట్లకు అంగీకారం**

రేషన్ కార్డు పౌరసత్వానికి నిశ్చయాత్మక ఆధారం కాదని, ఓటరు జాబితా పరిశీలనలో దానిని ప్రామాణిక పత్రంగా పరిగణించలేమని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఈసీఐ ప్రస్తావించింది. అందువల్ల జీఓ 172 కింద జారీ చేసే కొత్త ఫ్యామిలీ రిజిస్టర్ సర్టిఫికెట్లను గుర్తింపు పత్రాలుగా స్వీకరించబోమని స్పష్టం చేసింది. అయితే జీఓ 172 అమల్లోకి రాకముందు, అంటే జులై 25, 2026కు ముందు తహశీల్దార్ క్షేత్రస్థాయి విచారణ అనంతరం పాత విధానంలో జారీ చేసిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను మాత్రం SIR పరిశీలనలో ఆమోదిస్తామని ఈసీఐ వెల్లడించింది.

## కోదండరాంకు నిరుద్యోగుల నిరసన సెగ

- **ఉద్యోగాల వయోపరిమితిపై నిలదీసిన యువత**
- **'60 ఏళ్లకు ఎమ్మెల్సీ.. 30 ఏళ్లకు ఉద్యోగం వద్దా?'**

**హైదరాబాద్, ఆగస్టు 12:**

ఎమ్మెల్సీ, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంకు నిరుద్యోగ యువత నుంచి నిరసన సెగ తగిలింది. హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ప్రభుత్వ ఉద్యోగాల వయోపరిమితి పెంపుపై మాట్లాడేందుకు వచ్చిన ఆయనను నిరుద్యోగులు అడ్డుకుని నిలదీశారు. పెద్ద సంఖ్యలో యువత చుట్టుముట్టడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

**వయోపరిమితిపై ప్రశ్నలు**

'మీరు 60 ఏళ్ల వయసులోనూ సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఎమ్మెల్సీ పదవి పొందగలిగారు. మాకు 30 ఏళ్లకే ఉద్యోగం చేసే అర్హత లేకుండా పోయిందా?' అంటూ నిరుద్యోగులు కోదండరాంను ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నమ్మి కాంగ్రెస్‌కు ఓటు వేశామని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగాల వయోపరిమితి, నోటిఫికేషన్ల అంశాలపై ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు.

**సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్**

ఏళ్లుగా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ మానసికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల్లో అసంతృప్తి

**మొదటిపేజీ తరువాయి**

మారాననని చెప్పారు. అయితే తాను ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు జరగడం లేదన్న అసంతృప్తిని వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరే సమయంలో బాన్సువాడ నియోజకవర్గంలోని పెండింగ్ సమస్యలను ఆరు నెలల్లో పరిష్కరిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని పోచారం గుర్తు చేసినట్లు సమాచారం. మంత్రులు, ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులను సంప్రదించినా స్పందన ఆశించిన స్థాయిలో లేదని ఆయన చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో అంతర్గత చర్చకు దారితీశాయి.

**మరికొందరిపైనా చర్చ**

పోచారం శ్రీనివాసరెడ్డితో పాటు ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేరు కూడా రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. వీరి తర్వాత మరికొందరు కూడా బీఆర్ఎస్ వైపు తిరిగి వెళ్లే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు ఊహాగానాలు ఉన్నప్పటికీ.. దీనిపై ఎలాంటి అధికారిక ధ్రువీకరణ లేదు.

పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కూడా కొంతకాలంగా కాంగ్రెస్‌కు దూరంగా ఉంటున్నట్లు కనిపించడం చర్చకు దారితీసింది. మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆయన సోదరుడు బీఆర్ఎస్‌లో చేరి ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా పనిచేయడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

**అభివృద్ధి పనులపై ఒత్తిడి**

జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి కూడా నియోజకవర్గ అభివృద్ధి పనుల విషయంలో ఒత్తిడి ఎదుర్కొంటున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రోడ్లు, నీటిపారుదల, ఇతర కీలక పనులు ముందుకు సాగాలని అనుచరులు కోరుతున్నట్లు తెలుస్తోంది. అధికార పార్టీలో చేరిన తర్వాత అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని భావించినా.. కొన్ని నియోజకవర్గాల్లో నిధుల విడుదల, పనుల పురోగతిలో జాప్యం ఎమ్మెల్యేలకు ఇబ్బందిగా మారిందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీనికి తోడు స్థానిక కాంగ్రెస్ నాయకత్వంతో సమన్వయం కూడా కొందరికి సవాలుగా మారిందని సమాచారం.

**కాంగ్రెస్‌లో అప్రమత్తత**

ఫిరాయింపు ఎమ్మెల్యేల నుంచి వరుసగా అసంతృప్తి వ్యక్తమవుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ నాయకత్వం అప్రమత్తమైనట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కూడా పరిస్థితిపై ఆరా తీసినట్లు సమాచారం. పోచారం వ్యాఖ్యలపై పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ స్పందిస్తూ.. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న వనరులతో హామీల అమలుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.

**గులాబీ గూటికి తిరిగొస్తారా?**

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో కొందరు తమ నిర్ణయాన్ని పునఃపరిశీలిస్తున్నారన్న ప్రచారం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని పెంచుతోంది. పార్టీ మారిన సమయంలో నియోజకవర్గ అభివృద్ధి, రాజకీయ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకున్నా.. ఆశించిన ఫలితాలు అందకపోవడంతో కొందరిలో అసంతృప్తి పెరిగిందన్న చర్చ జరుగుతోంది. పోచారం బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేయడం, గూడెం మహిపాల్‌రెడ్డి వ్యవహారశైలి, దానం నాగేందర్ బీఆర్ఎస్ నాయకత్వంపై చేసిన సానుకూల వ్యాఖ్యలు, మరి కొందరు ఎమ్మెల్యేలు నియోజకవర్గ సమస్యలపై ఎదుర్కొంటున్న ఒత్తిడి.. ఇవన్నీ ఫిరాయింపు ఎమ్మెల్యేల తదుపరి రాజకీయ అడుగులపై ఆసక్తిని పెంచుతున్నాయి. అయితే వీరిలో నిజంగా ఎంతమంది తిరిగి బీఆర్ఎస్‌లోకి వెళ్తారన్నది ఇప్పటికీ స్పష్టత లేని అంశమే. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకత్వం అసంతృప్తిని చల్లార్చి ఎమ్మెల్యేలను పార్టీలోనే కొనసాగించేలా ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది కీలకంగా మారింది. మొత్తంగా ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం తెలంగాణ కాంగ్రెస్‌కు మరో రాజకీయ సవాల్‌గా మారుతోంది.

## గిరిజనుల నిధులు, భూములు గోల్‌మాల్

**సిద్దిపేట, ఆగస్టు 12 :**

గిరిజనుల సంక్షేమానికి కేటాయించిన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం సక్రమంగా ఖర్చు చేయడం లేదని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు ఆరోపించారు. గిరిజన యువత ఉద్యోగాల కోసం వెతికే స్థాయి నుంచి పదిమందికి ఉద్యోగాలు కల్పించే పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో ట్రైబల్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన పారిశ్రామికవేత్తల అవగాహన సదస్సు, సిద్దిపేట జిల్లా చాప్టర్ ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గిరిజన యువతకు వ్యాపార అవకాశాలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలపై అవగాహన కల్పిస్తూ చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. గిరిజన యువతకు మార్గదర్శకంగా నిలవడంతోపాటు వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చే ప్రెజర్ గ్రూప్‌గా కూడా పనిచేయాలని సూచించారు. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో చదివిన రమేష్ నాయక్ లండన్‌లో 16 హోటళ్లు స్థాపించి గొప్ప వ్యాపారవేత్తగా ఎదిగారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో టీప్రైడ్ ద్వారా సహకారం పొందిన సురేష్ నాయక్ హైదరాబాద్‌లో హార్లిక్స్ బర్త్‌డే కేకులు తయారు చేస్తూ పెద్ద కంపెనీలతో పోటీపడుతున్నారని ఉదాహరణలుగా పేర్కొన్నారు. ఇలాంటి విజయగాథల నుంచి గిరిజన యువత స్ఫూర్తి పొందాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజన అభివృద్ధికి వందల కోట్ల సబ్సిడీలు అందించామని, గిరిజన మహిళల కోసం రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశామని, అనేక గురుకులాలను నిర్మించి నాణ్యమైన విద్యను అందించామని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత గిరిజనులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 6 నుంచి 10 శాతానికి పెంచామని, దీంతో ఎంతోమంది గిరిజన యువత డాక్టర్లు, ఇంజనీర్లుగా ఎదిగారన్నారు. రాష్ట్రంలోని 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన బిడ్డలను సర్పంచులుగా చేసి వారికి రాజ్యాధికారం అందించామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన కేటాయించిన నిధులు ఆర్థిక సంవత్సరంలో ఖర్చు కాకపోతే మరుసటి ఏడాదికి క్యారీ ఫార్వర్డ్ అయ్యేలా ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని తీసుకొచ్చి అమలు చేశామని చెప్పారు. ఆరు లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చి గిరిజనులను రైతులుగా మార్చామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం గిరిజనులకు తీవ్ర ద్రోహం చేస్తోందని హరీశ్‌రావు విమర్శించారు. మేనిఫెస్టోలో పదో తరగతి పాస్ అయితే రూ.10వేలు, పీజీ చేస్తే రూ.2 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చినా అమలు చేయలేదన్నారు. అసెంబ్లీలో తాము ప్రశ్నించినప్పుడు ఎస్టీ కార్పొరేషన్‌కు రూ.2,730 కోట్లు కేటాయించామని ప్రభుత్వం చెప్పిందని, అయితే ఖర్చు చేసింది రూ.70 కోట్లు మాత్రమేనని తెలిపారు. ఒక్క గిరిజన బిడ్డకు కూడా ఉపాధి కల్పించలేదని విమర్శించారు. ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులను బడ్జెట్‌లో కేటాయిస్తున్నా వాటిలో సగం కూడా ఖర్చు చేయడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ భూములకు పట్టాలు ఇస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం లక్ష ఎకరాల అసైన్డ్ భూములను గుంజుకుని పేదలను రోడ్డున పడేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. గిరిజనుల భూములను లాక్కుని ముఖ్యమంత్రి సోదరుడు కొండల్‌రెడ్డి, అల్లుడు సత్యకు కట్టబెడుతున్నారని ఆరోపించారు. గిరిజన యువతకు అన్యాయం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో టీఐసిసిఐ మరింత చురుగ్గా పని చేయాలని హరీశ్‌రావు కోరారు. ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న సబ్సిడీలను రాబట్టేందుకు కృషి చేయాలని సూచించారు. జిల్లాలోని ఎస్టీ యువత టీఐసిసిఐ సేవలను సద్వినియోగం చేసుకుని సభ్యులుగా చేరాలని, నైపుణ్యాలను పెంచుకుని ఉద్యోగాలు కల్పించే స్థాయిలో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని హరీశ్‌రావు సూచించారు.

## కాంగ్రెస్ వి హత్యా రాజకీయాలు

**సిరిసిల్ల ఆగస్టు 12 :**

పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం మృతిపై తీవ్ర విచారం వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చి న్యాయం జరిగేదాకా ఆ కుటుంబం వెంటే ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి ఘటనకు అసలు కారణాలు, బాధ్యులు, సూత్రధారులు ఎవరైనా వారిని వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. కాంగ్రెస్ హత్యా రాజకీయాలు చేస్తున్నదని విమర్శించారు. తమపై రాజకీయ విమర్శలు చేయవచ్చని, కేసులు పెట్టవచ్చని, కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం సమర్థనీయం కాదన్నారు. వెంకటేశం కుటుంబ పరిస్థితిని చూసి తీవ్ర భావోద్వేగానికి గురైన కేటీఆర్ ఆయన చిన్నారి కుమార్తె తన తండ్రి కోసం ఎదురు చూస్తూ మూడు రోజులుగా తినలేదని చెప్పడం తనను తీవ్రంగా కలచివేసిందన్నారు. మనసున్న ఏ మనిషికైనా కన్నీళ్లు రాక మానవు.. గుండె ద్రవించక మానదు అని కేటీఆర్ అన్నారు.

అసలు సూత్రధారులను గుర్తించాలి

వెంకటేశం మృతి ఘటనలో కాంగ్రెస్ నాయకులు కొందరిని పోలీసులు అరెస్టు చేసినప్పటికీ వారు పాత్రధారులు మాత్రమేనని, అసలు సూత్రధారులు ఎవరన్నది తేల్చాల్సిన అవసరం ఉందని కేటీఆర్ అన్నారు. ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ వారిలో ఇద్దరిని రిమాండ్‌కు పంపి మిగతా ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై కూడా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. పోలీసుల రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్త ఇల్లు మంజూరు చేయాలని తాము కాంగ్రెస్ నాయకులను ఆశ్రయించినప్పటికీ నెలలతరబడి తిప్పించుకున్నారని కుటుంబీకులు తన దృష్టికి తీసుకొచ్చారని చెప్పారు. ఈ విషయంపై ఇప్పటికే కలెక్టర్‌తో మాట్లాడానని, కుటుంబానికి ఇల్లు మంజూరు చేయండి.. ఒకవేళ ప్రభుత్వం ఇవ్వలేని పరిస్థితి ఉంటే బీఆరఎస్ పార్టీ తరఫున నిర్మించి ఇస్తాం.. మీరు మా ప్రయత్నానికి అడ్డుగా ఉండొద్దని కలెక్టర్‌కు చెప్పాను' అని కేటీఆర్ తెలిపారు.

**కుమార్తె భవిష్యత్ బాధ్యత నాదే**

తాను ఎమ్మెల్యేగా మాత్రమే కాక ఆ కుటుంబానికి మాట ఇచ్చిన సోదరుడిగా బాధ్యత తీసుకుంటున్నానని కేటీఆర్ అన్నారు. వెంకటేశం కుమార్తె ప్రస్తుతం ఐదో తరగతి చదువుతున్నదని, ఆ బాలిక పేరుపై రూ.3 లక్షలు డిపాజిట్ చేసినట్లు, ఆమె మేజర్ అయ్యాక ఆ మొత్తం అందుబాటులోకి వచ్చేలా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఆమె చదువుతున్న పాఠశాలతో మాట్లాడి పదో తరగతి వరకు బాలిక ఫీజులు తదితర ఖర్చుల విషయంలో తాను వ్యక్తిగతంగా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చానన్నారు. పదో తరగతి తర్వాత ఏం చదవాలనుకున్నా ఆమె చదువు కొనసాగించే బాధ్యత కూడా తీసుకుంటానని హామీ ఇచ్చారు. కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కూడా పార్టీ తరఫున అందించామన్నారు. వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలను కూడా కేటీఆర్ ప్రస్తావిస్తూ సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు. స్థానిక కాంగ్రెస్ నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు.

## బీఆర్ఎస్ నిలదీస్తే గానీ సోయి రాదా

**హైదరాబాద్, ఆగస్టు 12 :**

తెలంగాణ ప్రాజెక్టులపై సమీక్షించాలని ఏపీ ప్రభుత్వం జీఆర్ఎంబీ సమావేశంలో ప్రస్తావించనుండడంపై బీఆరఎస్ ప్రశ్నించిన తర్వాత హడావుడిగా లేఖలు రాయడం తప్ప రాష్ట్ర ప్రయోజనాల పట్ల మీకు చిత్తశుద్ధి లేదా అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని అసెంబ్లీలో బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్‌రావు నిలదీశారు. చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు మీ నామమాత్రపు లేఖలు రాష్ట్ర ప్రాజెక్టులను కాపాడతాయా అని ఒక ప్రకటనలో ప్రశ్నించారు. లేఖలతో పనులు కావు.. తెలంగాణ నీటి ప్రయోజనాల కోసం రాజీ లేని పోరాటం చేయాలి అని హితవు పలికారు. ఏపీ ప్రభుత్వం జీఆర్ఎంబీ అజెండాలో పెట్టిన అంశాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వాటిని అజెండా నుంచి తొలగించే వరకు తెలంగాణ ప్రభుత్వం పట్టుబట్టాలని, ఆ అంశాలను వెనక్కి తీసుకోకపోతే అవసరమైతే జీఆరఎంబీ సమావేశానికి హాజరు కాబోమని కరాఖండిగా తేల్చి చెప్పాలి అని అన్నారు. అలాకాకుండా మీ రాజకీయ అవసరాల కోసం సమావేశానికి వెళ్లి అక్కడ తెలంగాణ ప్రాజెక్టులపై ఏపీ పెట్టిన అభ్యంతరాలకు బలం చేకూర్చేలా వ్యవహరిస్తే మాత్రం బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదు అని హరీష్‌రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డీ.. ఇది రాజకీయాలకు సంబంధించిన విషయం కాదు.. తెలంగాణ భవిష్యత్తుకు సంబంధించిన విషయం.. తెలంగాణ నీటి హక్కులకు సంబంధించిన విషయం అని చెప్పారు. ప్రతిపక్షాలపై పిచ్చి ప్రేలాపనలు చేసే రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరాలు చెబితే ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. ఈ నెల 18న హైదరాబాద్‌లో జరిగే జీఆర్ఎంబీ సమావేశం అజెండాను ఉపసంహరించుకోకుండా నిర్వహిస్తే తెలంగాణ ప్రాజెక్టులను కాపాడుకునేందుకు బీఆరఎస్ పార్టీ వేలాదిమందితో జీఆరఎంబీ కార్యాలయాన్ని ముట్టడిస్తుందని హెచ్చరించారు. కేంద్రం చేతిలోని జీఆర్ఎంబీ, చంద్రబాబు, రేవంత్ కలిసి తెలంగాణకు చేస్తున్న జల ద్రోహాన్ని అడ్డుకుంటామన్నారు.

## రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

**హైదరాబాద్, ఆగస్ట్12:**

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్'ను నిర్మిస్తే సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీరన్.. ఫ్యామిలీడ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంప్లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు. అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకో వచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో టెస్రాక్ట్ అడ్వాన్స్డ్ సిస్టమ్ అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ. 200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుములు హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

## నీటి వాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

**హైదరాబాద్, ఆగస్టు 12 :**

తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. గాంధీ భవన్‌లో బుధవారం మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని, నీటి వాటాపై బలంగా కొట్లాడతామని తేల్చి చెప్పారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆరఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు డిమాండ్ చేశారు. తాము రూ.కోటిన్నరకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. అయిదెకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ.200కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలను కేటీఆర్ భయపెట్టడం మంచిది కాదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని హితవు పలికారు. భూ కేటాయింపులపై కేటీఆర్ ఆరోపణలకు మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు పునరుద్ఘాటించారు. తమపై ఉన్న కోపాన్ని రాష్ట్ర ప్రజలపై చూపవద్దని కేటీఆర్‌కు సూచించారు.

## రఘునాథపల్లిలో భారీ జెండాతో బీజేపీ శ్రేణుల తిరంగా యాత్ర



**జనగామ ఆగస్టు12(డిడి 9వార్త)బ్యూరో**

దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటుతూ రఘునాథపల్లి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా యాత్ర నిర్వహించారు. మండల అధ్యక్షుడు పుప్పాల వేణుకుమార్ నేతృత్వంలో 150 అడుగుల భారీ జాతీయ జెండాతో నిర్వహించిన యాత్రలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, సెయింట్ ఆల్ఫోన్సస్ పాఠశాల విద్యార్థులు, దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కావటి ముత్యాలు, సీనియర్ నాయకులు కల్పగూరి ప్రభాకర్, మర్కాల వెంకటరెడ్డి, సాయి విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశభక్తి నినాదాలతో ప్రధాన వీధుల మీదుగా యాత్ర కొనసాగింది.

## SIRలో జనగామ జిల్లాకు రెండో స్థానం

**జనగామ ఆగస్టు12(డిడి 9వార్త )బ్యూరో**



SIR ప్రక్రియలో జనగామ జిల్లా రాష్ట్రంలో రెండో స్థానంలో నిలవడంపై డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి ధన్వంతి లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్, శాసనసభ కోఆర్డినేటర్లు, ఇన్‌చార్జీలు, కన్వీనర్లు, శిక్షణ ట్రైనర్లు, ప్రతి బీఎల్ఏతో పాటు నాయకులు, కార్యకర్తలకు అభినందనలు తెలిపారు. అందరి సమన్వయం, అంకితభావం, నిరంతర కృషితోనే ఈ ఫలితం సాధ్యమైందన్నారు. SIR రెండో దశలో మరింత వేగంగా, సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. జనగామ జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిపేందుకు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## వేటగాళ్ల ఉచ్చుకు బలైన బీట్ ఆఫీసర్ నవీన్

- బీట్‌ఆఫీసర్ నవీన్ మృతి అటవీశాఖకు తీరని లోటు
- జిల్లా అటవీశాఖ డీఎఫ్ వో విక్రమ్ సింగ్ సిద్దార్ధ
- నవీన్ మృతదేహంతో పట్టణంలో అటవీశాఖ ఉద్యోగుల ర్యాలీ
- కుటుంబ సభ్యులకు రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్




**భద్రాచలం, ఆగస్టు 12 (డిడి9 వార్త)**

వేటగాళ్లు అమర్చిన విద్యుత్తు తీగలు తగలడంతో షాక్‌కు గురై మృతి చెందిన బూర్గంపాడు మండలం చెరువుసింగారం అటవీశాఖ బీట్ ఆఫీసర్ నవీన్ మృతదేహాన్ని బుధవారం జిల్లా అటవీశాఖ అధికారి విక్రమ్‌సింగ్ సిద్దార్ధ భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహానికి ఘన నివాళి అర్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే ప్రభుత్వం తరపున అన్ని విధాల కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. ఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అటవీశాఖ ఉద్యోగులంతా కలిసి మృతదేహంతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ ఏరియా వైద్యశాల నుంచి బ్రిడ్జి సెంటర్ వరకు ర్యాలీ కొనసాగింది. నవీన్ కుటుంబానికి రూ.కోటి నష్టపరిహారం చెల్లించాలని, కుటుంబ సభ్యులకు ప్రభుత్వం అండగా నిలవాలని, రాష్ట్ర అటవీశాఖ మంత్రి తక్షణమే స్పందించాలని కోరారు. అనంతరం మృతదేహాన్ని నవీన్ స్వగ్రామంకు వాహనంలో తీసుకెళ్లారు.

## భద్రాద్రి రామయ్యకు ఘనంగా పట్టాభిషేకం

**భద్రాచలం, ఆగస్టు 12 డిడి9 వార్త**



భద్రాచలంలోని శ్రీ సీతారామ చ ంద్రస్వామి వారికి బుధవారం పట్టాభిషేకం ఘనంగా నిర వ్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రతి నిత్యకల్యాణం జరిగే కల్యాణంను నిర్వహించారు. అనంతరం ప్రతి నెల పుష్యమని నక్షత్రంగా నిర్వహించే శ్రీరామ పట్టాభిషేకాన్ని ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు,మంగళవాయిద్యాల నడుమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి కిరీటం, రాజదండం, ఛత్రం తదితర పట్టాభిషేక సంప్రదాయాలను నిర్వహించి భక్తులకు దర్శనంకల్పించారు. కాగా భక్తులు పట్టాభిషేకాన్ని తిలకించడంతో పాటు ఆధ్యాత్మికనందాన్ని పొందారు. శ్రీరామసేవ మండపం ప్రాంగణం అంతా జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది.

# టీకాలతోనే తల్లి బిడ్డల ఆరోగ్యానికి రక్షణ..

**గర్భిణీలు, బాలింతలు టీకాలను సద్వినియోగం చేసుకోవాలి..**

**ఆగస్టు 12: డిడి 9 వార్త వెంకటాపురం.**

జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా ఏదిరా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని నూగూరు సబ్‌సెంటర్‌లో నిర్వహించిన టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఉప వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోరం క్రాంతి కుమార్ పర్యవేక్షించారు. డాక్టర్ క్రాంతి కుమార్ సమక్షంలో గర్భిణీలు, బాలింతలకు వ్యాధి నిరోధక టీకాలు వేశారు. అనంతరం తిప్పాపురం ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతి కుమార్ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు ప్రభుత్వం అందిస్తున్న వ్యాధి నిరోధక టీకాలను తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, జ్వరం, జలుబు వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలోని వైద్యశాలకు తీసుకెళ్లాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఈఓ కోటిరెడ్డి, ఏఎన్ఎంలు స్వరూప, సరస్వతి, వెంకటరమణ, హెల్త్ అసిస్టెంట్లు రాఘవులు, మోహన్ కృష్ణ, రాజేష్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పుస్తక పఠనంతోనే పరిపూర్ణ జ్ఞానం

- గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి
- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్

**భద్రాచలం , ఆగస్టు 12 (డిడి9 వార్త)**

పాఠకులకు, విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు గ్రంథాలయాలు విజ్ఞానంతో పాటు దేశంలో జరిగే ప్రతి విషయాన్ని తెలియజేసే విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సందర్శించి తప్పనిసరిగా కావలసిన సమాచారాన్ని తెలుసుకోవచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. బుధవారం నాడు గ్రంథాలయ పాలకుల దినోత్సవం సందర్భంగా కీర్తిశేషులు ఎస్ఆర్ రంగనాథన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు ఇస్తూ గ్రంథాలయ పాలకుడు ఏ విధముగా గ్రంథాలయం నుండి పాఠకులకు జ్ఞానాన్ని అందిస్తాడో అటువంటి జ్ఞానాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవడానికి విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయంలో అందుబాటులో ఉండే వివిధ రకాల విజ్ఞానానికి చరిత్రకు ఇతర అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి పాలకుడు సుధాకర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ హవీలా, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య..

- విద్యార్థులు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలి: ప్రిన్సిపాల్ విజయకుమార్..

**ఆగస్టు 12: డిడి9 వార్త వెంకటాపురం.**



ప్రభుత్వ జూనియర్ కళాశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కోగిల విజయ కుమార్ సూచించారు. బుధవారం వెంకటాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్య, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, క్రీడా సామగ్రి, ఉపకార వేతనాలు వంటి సౌకర్యాలను ప్రభుత్వం అందిస్తూ ప్రోత్సహిస్తోందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే నాణ్యమైన బోధన అందిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో స్థానిక విద్యార్థులను చేర్పించి, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులను కోరారు. కార్యక్రమంలో అధ్యాపకులు కురిమిళ్ల శ్యామ్, మాడ చక్రపాణి, జిల్లెల సమ్మయ్య, పొన్నాడ వెంకట రామకృష్ణ, నరిగే సోమనాథ్, ఆకుల సంధ్య, సుమన్, బోధనేతర సిబ్బంది కుమార్, స్వప్న, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కోసం మరో సమరానికి ఎమ్మార్పీఎస్ సిద్ధం..

**ఆగస్టు 12 డిడి9 వార్త వెంకటాపురం.**



మత దురహంకారం, కుల వివక్ష, సాంఘిక అసమానతలు లేని సమసమాజ నిర్మాణం కోసం ఎమ్మార్పీఎస్ నిరంతరం పోరాడుతుందని వెంకటాపురం మండల ఇంచార్జ్ యాసం రమేష్ మాదిగ అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు, ములుగు జిల్లా MRPS ఇంచార్జ్ శాతాల రమేష్ మాదిగ పిలుపుతో మర్రిగూడెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూడు దశాబ్దాలుగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ రాజీలేని పోరాటాలు నిర్వహించి ఎస్సీ వర్గీకరణ సాధించడంతో పాటు మాదిగలతోపాటు పేద, బడుగు వర్గాల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేపట్టిందన్నారు. అదే స్ఫూర్తితో ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామగ్రామాన MRPS, MSP, అనుబంధ సంఘాల నూతన కమిటీలను ఏర్పాటు చేసి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నూతన తరాన్ని ఉద్యమంలోకి తీసుకొచ్చి సామాజిక న్యాయం కోసం పోరాడే శక్తివంతమైన సైన్యంగా తీర్చిదిద్దాలని MRPS శ్రేణులకు సూచించారు. మహనీయుల ఆశయాలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో MRPS సీనియర్ నాయకులు గుగ్గిళ్ల నరేందర్ మాదిగ, గ్రామ అధ్యక్షుడు కోగిల ప్రవీణ్ మాదిగ, ఉపాధ్యక్షుడు కోకిల సృజన్ మాదిగ, అధికార ప్రతినిధి గుగ్గిళ్ల కళ్యాణ్ మాదిగ, ప్రధాన కార్యదర్శి చెన్నం వంశీ మాదిగ, కార్యదర్శి కోగిల బిక్షపతి మాదిగ, కోగిల నాగార్జున మాదిగ, తిరుపతి మాదిగ, కన్నయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల గంగరాజుకు కన్నీటి నివాళి..

**ఎడ్ల గంగరాజు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..**

**ఆగస్టు 12,డిడి9 వార్త వెంకటాపురం.**

ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఎదిర గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, రైతు ఎడ్ల గంగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు, మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎదిర గ్రామానికి చేరుకుని గంగరాజు పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకటరావు మాట్లాడుతూ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎడ్ల గంగరాజు మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకుంటూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చిడెం మోహన్రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మన్యం సునీల్, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి శ్రీరాముల రమేష్, కాంగ్రెస్ నాయకులు పల్నాటి ప్రకాష్, దర్ర రవి తదితరులు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు.



# ప్రైవేటీకరణ వ్యతిరేక పోరుకు విద్యుత్ ఉద్యోగుల మద్దతు

- భద్రాచలంలో నల్ల బ్యాడ్జీలతో ఎన్పీడీసీఎల్ సిబ్బంది నిరసన
- యాదాద్రి పవర్ స్టేషన్ ఉద్యోగుల ఆందోళనకు సంపూర్ణ సంఘీభావం

**భద్రాచలం, ఆగస్టు 12 (డిడి9 వార్త)**




రాష్ట్ర టీజీపీఈజేఏసీ పిలుపు మేరకు విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ భద్రాచలంలో ఎన్పీడీసీఎల్ ఉద్యోగులంతా బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎన్పీడీసీఎల్ డీఈ, జేఏసీ జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మికులు ఉద్యోగులు ఉద్యోగుల సంఘాలన్నీ ఏకమైనప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరిస్తే ఉద్యోగులు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, అంతా ఒక తాటి పైకి వచ్చి ఉద్యమించి న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నరసింహారావు, ఉమామహేశ్వరరావు, ఏఏవో సత్యనారయణ, ట్రేడ్ యూనియన్ నాయకులు వెంకట్రాజు, రామకృష్ణ, ఉదయ్, కేటీఎన్ మూర్తి, ఏఈలు రోహిణి, జ్యోతి, ఉపేందర్, మహేష్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, పద్మారావు, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి రాజారావు పాల్గొన్నారు.

# మూడు నెలల పెండింగ్ జీతాలు వెంటనే విడుదల చేయాలి

**మణుగూరు.ఆగస్టు 12 (డి డి 9వార్త)**




తెలంగాణ మిషన్ భగీరథ వర్కర్స్కు పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మణుగూరు రథం గుట్ట వద్ద చేపట్టిన దీక్ష శిబిరం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా దీక్ష శిబిరాన్ని సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి సందర్శించి మిషన్ భగీరథ కార్మికులకు సంఘీభావం తెలిపారు. నెలల తరబడి జీతాలు అందక పోవడంతో కార్మికులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు తాగునీటిని అందించే మిషన్ భగీరథ సేవల్లో కీలకంగా పనిచేస్తున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కర్నే రవి డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న మూడు నెలల జీతాలను తక్షణమే విడుదల చేసి కార్మికుల కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పట్టించుకోకపోతే వారి తరపున మరింతగా పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం..

**మణుగూరు.ఆగస్టు 12 (డి డి 9వార్త)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని కూనవరం గ్రామంలో గల శ్రీ కోదండ రామాలయంలో బుధవారం నాడు అత్యంత భక్తి శ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ పెద్దలు అంచ వెంకటేశ్వరరావు – లక్ష్మీ దంపతుల ఆహ్వానం మేరకు పీవీ కాలనీ లోని శ్రీ హనుమాన్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఈ హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని,రైతులంతా పాడి పంటలతో సంతోషంగా ఉండాలని,ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని లోకకళ్యాణం కోసమై ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు తెలియచేశారు. భక్తులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.అనంతరం శ్రీ లక్ష్మణ సమేత సీతా రామచంద్రస్వామి వారికి,ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమ నిర్వహణ తో గ్రామంలో భక్తి భావం పెంపొంది ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.కార్యక్రమ నిర్వహణ అనంతరం ఆలయంలో నిర్వహించే శుభ కార్యక్రమాల కోసం వంటసామాగ్రిని కొంతమంది దాతలు ఆలయ కమిటీ వారికి విరాళంగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కూనవరం శ్రీ కోదండ రామాలయం ఆలయ కమిటీ సభ్యులు, ధర్మకర్తలు మాట్లాడుతూ, గ్రామం లోని దేవాలయంలో ఇంత మంచి ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించినందుకు హనుమాన్ సేవా సమితి సభ్యులకు, అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలను తెలియజేశారు. అలాగే భవిష్యత్తు లో మన గ్రామం లోని దేవాలయంలో మరిన్ని ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

# ప్రతి ఇంటా త్రివర్ణ పతాకం.. ప్రతి గుండెలో దేశభక్తి

- మాజీ సైనికులకు ఘన సన్మానం
- వాకర్స్కు జాతీయ జెండాల పంపిణీ
- బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):**



దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా గోదావరిఖని పీజీ కాలేజ్ గ్రౌండ్లో వాకర్స్కు జాతీయ పతాకాలను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల సంధ్యారాణి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దేశ రక్షణ కోసం సేవలందించిన మాజీ సైనికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. దేశం కోసం కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను పక్కనపెట్టి సేవలందించిన మాజీ సైనికులను గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని సంధ్యారాణి అన్నారు. వీర సైనికులను సన్మానించుకోవడం తనకు గర్వకారణమన్నారు. సైనికులు ఎస్. గంగరాజు, ఈ. శ్రీను, పి. భాస్కర్, కార్తీక్, ఎం. జర్మయ్య, టి. రాముడు, ఎ. అంబారావు, వి. శ్రీనివాస్, లక్ష్మణ్సింగ్, ఎన్. శంకర్, ఎస్.కె. నజీబ్, ఎస్. సుధాకర్, శ్యాంకుమార్, నాగరాజు, సంతోష్, నరసింహులు, రాంబాబు, బి. పోచన్నలను సన్మానించారు. భారత దేశంలో జన్మించడం, భారతీయులుగా జీవించడం గర్వకారణమని సంధ్యారాణి అన్నారు. దేశం సమానత్వానికి ప్రతిరూపమని, సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలకు ప్రతీకగా నిలిచిన దేశ గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా లో భాగంగా ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తి, జాతీయ ఐక్యత, సమగ్రతను చాటాలని రామగుండం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. ఆగస్టు 10 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం వాకర్స్, మాజీ సైనికులతో కలిసి దేశభక్తి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. జాతీయ జెండాలు చేతబూనిన వారు భారత్ మాతా కీ జై.., వందే మాతరం.. అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షుడు గుండబోయిన భూమయ్య, లక్ష్మీనగర్ మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, బీజేపీ నాయకులు కోడూరి రమేష్, పాకాల నరసింహారెడ్డి, బియ్యాల మహేందర్, కొట్టె నరేష్, బండారి శ్యామ్ పటేల్, జక్కన బాలు, ఆకునూరి రమేష్, జక్కుల ప్రవీణ్, వెల్తూరి సరిత–రాజయ్య, ఏరుకొండ తిరుపతి, మీస వికాస్, వెంకటేష్, అంజి తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

## యూఎస్పీసీ ఆధ్వర్యంలో తహసీల్దార్కు వినతిపత్రం

**వాజేడు, ఆగస్టు 12 (డీడీ9 వార్త):**



ములుగు జిల్లా వాజేడు మండల విద్యారంగంలో దశాబ్దాలుగా పేరుకు పోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని యూఎస్పీసీ ఆధ్వర్యంలో వాజేడు మండల తహసీల్దార్ శ్రీనివాస్కు వినతిపత్రం సమర్పించారు. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, ఉపాధ్యాయులు, విద్యా ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పెండింగ్లో ఉన్న ఆరు కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2023 నుంచి నూతన వేతన సవరణను అమలు చేయడంతో పాటు, వేతన సవరణ సంఘం నివేదికను పరిశీలించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. సమగ్ర శిక్ష ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని వెంటనే అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యారంగంలో నెలకొన్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పోడం సమ్మయ్య, ఏటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జానకిరావు, జయేందర్, టీఎస్యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సింగర్ రాజేష్, ఉపాధ్యక్షులు కుమార్ బాబు, శిరీష, పీఆర్టీయూటీఎస్ మండల అధ్యక్షులు స్వరూప్ సింగ్, ఉపాధ్యాయులు ప్రభాకర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు..

## మణుగూరు వైద్య సిబ్బంది కృషి..



**మణుగూరు.ఆగస్టు 12(డి డి 9వార్త)**

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ముందస్తు చర్యలు చేపట్టారు. మండలంలోని వెనుకబడిన ఆదివాసీ గ్రామాలైన బడుగుల,ఖమ్మంతోగు, బుగ్గ గ్రామాలలో బుధవారం నాడు పర్యటించారు. వైరల్ జ్వరాలు విస్తరిస్తున్న తరుణంలో గ్రామాల్లో దోమలమందు పిచ్చికారీ చేశారు.ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని హెల్త్ అసిస్టెంట్ రాంప్రసాద్ సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. పిల్లలు, గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు వేసారు.

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసిన సూపరింటెండెంట్ జి ప్రసాద్.



**మణుగూరు.ఆగస్టు 12 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ (CHC) సూపరింటెండెంట్గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి. ప్రసాద్ (అనస్తీషియా వైద్య నిపుణులు) బుధవారం మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సూపరింటెండెంట్ జి. ప్రసాద్కు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుభాకాంక్షలు తెలియజేసి, బూర్గంపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎల్డీసీ శివ తదితరులు పాల్గొన్నారు.

# పత్రిక స్వేచ్ఛను కాలరాయాలని చూడడం హేయమైన చర్య..

## మణుగూరు మండల BRS యువజన అధ్యక్షులు బోశెట్టి రవి ప్రసాద్, టౌన్ అధ్యక్షులు గుర్రం సృజన్.




**మణుగూరు.ఆగస్టు 12 (డి డి 9వార్త )**

సమాజంలో నిత్యం జరుగుతున్న అన్యాయాలను, అరాచకాలను ప్రజలకు తెలియజేస్తూ.. సమాజాభివృద్ధికి ప్రజారక్షణకు ఎంతో తోడ్పడుతూ, చాలీచాలని జీతాలతో సమాజ రక్షణ ధ్యేయంగా నిరంతరం ప్రజా సంక్షేమం కోసం వార్తలను సేకరిస్తూ ప్రభుత్వ యంత్రాంగానికి మరియు ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న పాత్రికేయ సోదరులపై కేసులు పెట్టడం సరైనది కాదు. మీడియా ప్రతినిధుల పై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని ఇటువంటి చర్యలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని, నియోజకవర్గంలో జరిగిన ఇటువంటి చర్యను BRS పార్టీ యువజన విభాగం తరపున ముక్తకంఠంతో ఖండించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు పద్దం శ్రీను,జక్కం రంజిత్, ఆవుల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా చైతన్య యాత్రలో చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

## కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన సీపీఐ నాయకులు

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):**

సీపీఐ ప్రజా చైతన్య యాత్రలో భాగంగా గోదావరిఖనిలోని లెనిన్నగర్లో ఏఐటీయూసీ రామగుండం నగర సమితి ప్రధాన కార్యదర్శి శనిగరపు చంద్రశేఖర్–తిరుమల జన్మదిన వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, జిల్లా కార్యవర్గ సభ్యులు గోసిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, కన్నెబోయిన కనకరాజ్, మార్కపురి సూర్య, తాళ్లపెల్లి మల్లయ్య, మడికొండ ఓదమ్మ, కన్నం లక్ష్మీనారాయణ, ఎజ్జ రాజయ్య, అసాలా రమాదేవి, నూకల మొండయ్య, జుల మోహన్ తదితరులు పాల్గొని చంద్రశేఖర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## క్వారీ లారీ డ్రైవర్ల యూనియన్ సభ్యులను సన్మానించిన ప్రెసిడెంట్ కిషన్...



ఖమ్మం:ఆగస్టు 12 ( డి డి 9 వార్త)

ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ సలహాదారులు నరేంద్ర ఆదేశాల మేరకు ప్రెసిడెంట్ కిషన్ ఆధ్వర్యంలో ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ ఆఫీస్ లో కొత్తగా ఎన్నుకోబడిన క్వారీ లారీ డ్రైవర్లు యూనియన్ సభ్యులని బండారి మధు ప్రెసిడెంట్ వైస్ ప్రెసిడెంట్ కుంట శీను సెక్రటరీ చింతల ఉపేందర్ ని మరియు మిగతా పాలకవర్గ సభ్యుల్ని సన్మానించిన జరిగినది అదేవిధంగా ఖమ్మం గ్రానైట్ మార్కర్ యూనియన్ సలహాదారులు నరేంద్ర క్వారీ లారీ యూనియన్ సభ్యులకి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలియపరచడం జరిగినది అదేవిధంగా ప్రెసిడెంట్ కిషన్ మీకు ఏ సమస్య వచ్చినా మా యూనియన్ అండ ఎప్పుడు మీకు ఉంటదని తెలియపరచడం జరిగినది ఈరోజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు వైస్ ప్రెసిడెంట్ పాషా మరో వైస్ ప్రెసిడెంట్ భద్రం ట్రెజరర్ సైదులు సెక్రటరీ జానీ ట్రెజరర్ టు రామ్మూర్తి జాయింట్ సెక్రటరీ నరసింహారావు ఈసీ మెంబర్ వెంకటేశు మరియు రమేష్ రఘు గంగరాజు నరహరి మొదలైన నాయకులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

- అనాథ వృద్ధులకు అండగా దాతలు ముందుకు రావాలి
- ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి పిలుపు



భద్రాచలం , ఆగస్టు 12 (డిడి9 వార్త)

భద్రాచల పట్టణంలోని కూనవరం రోడ్డులో గల సరోజిని వృద్ధాశ్రమంలో మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కీర్తిశేషులు పసుపులేటి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థంగా ఆయన కుమార్తె చిక్కుల నాగలక్ష్మి సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ, అనాథలు మరియు వృద్ధులను ఆదరించి, వారికి ఆశ్రయం కల్పిస్తూ వారి సంక్షేమాన్ని చూసుకుంటున్న సరోజిని వృద్ధాశ్రమ నిర్వాహకురాలు సరోజమ్మ సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. వృద్ధాప్యంలో కుటుంబ సభ్యుల సహాయం లేక ఒంటరిగా ఉన్న వారికి ఈ ఆశ్రమం ఒక కుటుంబ వాతావరణాన్ని అందిస్తున్నదని ఆయన తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి అనాథ వృద్ధులకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కొప్పుల మురళి పిలుపు నిచ్చారు. అన్నదానం, అవసరమైన వస్తువుల సమకూర్పు వంటి సేవా కార్యక్రమాల్లో దాతలు చురుకుగా పాలొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బి. సాయికుమార్, వంశీ, నవీన్, నాగేంద్ర, హరి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో గంజాయి కేసు నిందితుల అరెస్ట్.

- డీ-అడిక్షన్ సెంటర్ కు తరలింపు..
- యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- గంజాయి విక్రయాలు, వినియోగంపై కఠిన చర్యలు
- డీఎస్పీ డిఎస్పీ యం. అరుణ్ కుమార్

భద్రాచలం, ఆగస్టు 12 డిడి9 వార్త




గంజాయి కేసులో పరారీలో ఉన్న ముగ్గురు యువకులను భద్రాచలం పట్టణ పోలీసులు పక్కా సమాచారంతో అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. భద్రాచలం డీఎస్పీ యం. అరుణ్‌కుమార్ ఆదేశాల మేరకు పట్టణ ఎస్ఐ వి. సతీష్ నేతృత్వంలో బుధవారం ఈ చర్యలు చేపట్టారు. భద్రాచలం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో గతంలో నమోదైన గంజాయి కేసులో నిందితులుగా ఉన్న ఈ ముగ్గురు యువకులు అప్పటి నుంచి పరారీలో ఉన్నారు. వారి కద లికలపై నిరంతర నిఘా ఉంచిన పోలీసులు, చివరకు వారిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం భద్రాచలం జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు పునరావాసం కల్పించే ఉద్దేశంతో ముగ్గురినీ డీ–అడిక్షన్ సెంటర్‌కు తరలించారు.

**కఠిన చర్యలు తప్పవు - డిఎస్పీ యం. అరుణ్ కుమార్**

గంజాయి వినియోగం, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజే యాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగంపై పోలీసులు నిరంతర నిఘా కొనసాగిస్తున్నారని డీఎస్పీ యం. అరుణ్‌కుమార్ తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దుకో వాలని ఆయన సూచించారు. ఆరోగ్యకరమైన, అభివృద్ధి చెందిన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తన, స్నేహాలు, అలవాట్లపై మరింత అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీ సూచించారు.

# ముదిరాజ్ సంఘ భవనం కూల్చివేతపై ఆగ్రహం

- ఎమ్మెల్యే, మేయర్ చొరవతో వెంటనే భవనం నిర్మించాలి.. కూల్చివేతకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):



రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 5వ డివిజన్ గంగానగర్‌లో ముదిరాజ్ కుల సంఘ భవనం కూల్చివేతను ముదిరాజ్ కులస్తులు, జిల్లా నాయకులు, కాలనీవాసులు తీవ్రంగా ఖండించారు. సంఘ భవనాన్ని కూల్చివే యడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగర మేయర్ మంగళవారం 5వ డివిజన్‌లో అభివృద్ధి కార్యక్రమాల పరిశీ లనకు వచ్చిన సందర్భంగా కాలువల పూడికతీత, పారిశుద్ధ్య పనులు చేపడుతూ ముదిరాజుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా సంఘ భవనాన్ని కూల్చివేయడం వెనుక ఆంతర్యమేమిటని వారు ప్రశ్నించారు. సుమారు మూడు దశాబ్దాల క్రితం, 1994లో ముదిరాజ్ కుల సంఘ సభ్యులు స్థలాన్ని కొనుగోలు చేసి, సొంత నిధులతో నిర్మించుకున్న భవనాన్ని ఎలాంటి సమాచారం లేకుండా కూల్చివేయడం బాధా కరమన్నారు. సంఘ భవనం కూల్చివేతతో ముదిరాజుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం జరుగుతోందా? కులాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నమా? అని ప్రశ్నించారు. ముదిరాజుల ఐక్యతకు ప్రతీకగా ఉన్న సంఘ భవనాన్ని తమకు తెలియకుండా ఎలా కూల్చివేస్తారని నిలదీశారు. సంఘ భవన కూల్చివేతకు ప్రేరేపించిన వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ కులస్తులు డిమాండ్ చేశారు. రామగుండం ఎమ్మెల్యే, నగర మేయర్ వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కూల్చివేసిన సంఘ భవనం స్థానంలో కొత్త భవనాన్ని నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పిడుగు కృష్ణ, కార్పొరేషన్ ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి దబ్బెట శంకర్, గంగానగర్ కాలనీ కమిటీ సభ్యులు గణవేన సంపత్, ఊదరి సంపత్, దేవిని సంపత్, పిట్టల వంశీ, దేవిని శేఖర్, రేండ్ల శ్రీనివాస్, సుక్క సతీష్, దేవిని కనకయ్య, పందుల సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి

- బీజేపీ హటావో.. దేశ్ కీ బచావో' నినాదంతో ప్రజా చైతన్య యాత్ర.. సీపీఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం

పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):




కేంద్రంలోని ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని సీపీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం పిలుపు నిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం రామగుండంలో సీపీఐ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర నిర్వహించారు. ఎల్‌బీనగర్‌లోని సీపీఐ జెండా వద్ద తాండ్ర సదానందం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకె ళ్లేందుకు సీపీఐ దేశవ్యాప్త నిరసన ఉద్యమాన్ని చేపట్టిందన్నారు. అందులో భాగంగానే ప్రజా చైతన్య యాత్ర నిర్వహి స్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు చదువుకునే హక్కు లేకుండా పేపర్ లీకేజీల పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తూ వారి భవిష్యత్తుతో చెలగాటమాడు తోందని ఆరోపించారు. మతతత్వ విధానాలను ప్రోత్సహిస్తూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశంలో అశాంతికి కారణమవుతోందని విమర్శించారు. పెరుగుతున్న ధరలతో సామాన్యుల జీవనం భారంగా మారిందని, దేశ సంపదను బడా పారిశ్రామికవేత్తలకు ధారాదత్తం చేస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా 'బీజేపీ హటావో.. దేశ్ కీ బచావో' నినాదంతో సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో సీపీఐ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తాండ్ర సదానందం తెలిపారు. సభను విజయవంతం చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు కొనసాగుతు న్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పికొ ట్టాలని పిలుపునిచ్చారు. సీపీఐ ఫ్లోర్ లీడర్ మార్కపురి సూర్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు గోశిక మోహన్, గౌతమ్ గోవర్ధన్, సీపీఐ నగర కార్యదర్శి కే. కనకరాజ్, నగర కార్యవర్గ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, ఓదమ్మ, శనిగరపు చంద్రశేఖర్, అన్నం లక్ష్మీనారాయణ, ఎజ్జ రాజయ్య, రాణవేణి సుధీర్, బంగారం చంద్రయ్య, కలువల జగన్, ఆశాల రమ, బూడిది మల్లేష్, పోతురాజు నాగరాజు, కళ్లపెల్లి నవీన్, ఆసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ మహాసభలకు కార్మికులు కదలిరావాలి

- 20న సుల్తానాబాద్‌లో జిల్లా నాలుగో మహాసభలు.. కరపత్రాలు విడుదల చేసిన వై.వి.రావు, కడారి సునీల్

పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):




పెద్దపల్లి జిల్లా ఏఐటీయూసీ నాలుగో మహాసభలను ఈ నెల 20న సుల్తానాబాద్ కేంద్రంలో నిర్వహించనున్న నేపథ్యంలో మహాసభల విజయవంతానికి సంబంధించిన కరపత్రాలను రత్నాపూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు. సెంటనరీ కాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ వై.వి.రావు, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కడారి సునీల్ కరపత్రాలను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలో జరగనున్న ఏఐటీయూసీ మహాసభలకు కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అనుస రిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై చర్చించి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన ఆందోళనలు, ఉద్యమ కార్యాచరణను మహాసభల్లో రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభకు సీపీఐ జాతీయ నాయకుడు కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కామ్రేడ్ కలవేన శంకర్, ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాలరాజు, ప్రవీణ్‌కుమార్, తాండ్ర సదానందం తదితరులు హాజరుకానున్నట్లు వెల్లడించారు. జిల్లాలోని కార్మికులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాస భలను విజయవంతం చేయాలని వై.వి.రావు, కడారి సునీల్ కోరారు. కార్యక్రమంలో రత్నాపూర్ మండల ఏఐటీయూసీ నాయకులు జూపాక రామచందర్, ఎం.ఆర్.సి.రెడ్డి, సంపత్, సాంబశివరెడ్డి, గంగాధర్, జి. భూమయ్య, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కు మెమోరాండం అందజేసిన యుఎస్పీసి

చర్ల, ఆగస్టు 12 (డిడి 9వార్త)




చర్ల మండల కేంద్రంలో బుధవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్పిసి),రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు (12న) కార్యాచరణలో భాగంగా మండల తహసీల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి. మురళీ మోహన్, ఏటీఎఫ్ నాయకులు పి నాగేశ్వర రావు , టీఎస్ యుటిఎఫ్ నాయకులు వి.బా లకృష్ణ లు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నిర్ణయం మేరకు ఈనెల 7 న పాఠశాలల్లో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేయడం జరిగిందని రెండవ దశలో భాగంగా 12,13 వ తేదీల్లో మండల కేంద్రాల్లో తహసీల్దార్ లకు మెమోరాండం ఇవ్వడం, 19న జిల్లా కేంద్రాల్లో ధర్నా కార్యక్రమం, 29న రాష్ట్ర కేంద్రంలో ధర్నా కార్యక్రమం ఉంటుందని, అప్పటికి సమస్యలు పరిష్కారం కాకపోతే చలో అసెంబ్లీ పిలుపు నివ్వడం జరుగుతుందని తెలియజేశారు. అందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు . అలాగే తెలంగాణ సాధించుకున్న తర్వాత ఉద్యోగుల పరిస్థితి పెనం మీద నుండి పొయ్యిలో పడ్డట్లు న్నదని, గత ప్రభుత్వం 22 నెలల పిఆర్సీ ఎగ్గొడితే, ఈ ప్రభుత్వం ఇప్పటికీ 37 నెలలు అయిన కనీసం పిఆర్సీ మాటే ఎత్తడం లేదని, వెంటనే పిఆర్సీ నివేదికను తీసుకొని వచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, ఈహెచ్చీటి అమలులో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్యోగులు పోరాటం అనగానే ప్రజల సంక్షేమం గుర్తొస్తున్నదని ,అలాగే ఉపాధ్యాయులు చేస్తే విద్యార్థుల చదువులు గుర్తుకొస్తున్నాయని, ఉపాధ్యాయుల సమస్యలన్నీ విద్యారంగ, విద్యార్థుల సమస్యలేనని తెలియజేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని అలాగే జెన్ జీ లు కూడా ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ కోసం భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రే 27 వేల పాఠశాలలను 4 వేలకు తగ్గిస్తామని చెప్తున్నారని దానివల్ల గిరిజన ప్రాంతాల్లో పాఠశాలలు మూతపడే పరిస్థితులు ఏర్పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేజీబీవీ, ఎస్ఎస్ఏ ఉద్యోగులు 20 సంవత్సరాల నుండి వెట్టిచాకిరి చేస్తున్నారని, వాళ్లకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ని రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ నాయకులు పి.నా గేశ్వరరావు, టీఎస్ యుటిఎఫ్ నాయకులు వి.బాలకృష్ణ, వసంత, పి.రాధ, టి.జలంధర్, సావిత్రి, యడమరాజు, హిమగిరి, యస్.బాలకృష్ణ, బి.సర్వేశ్వర రావు, ప్రదీప్, చిట్టిబాబు, రామారావు, పంతులు, జయప్రకాష్, రవి, స్వర్ణలత, ప్రవల్లిక, అమ్మాజీ, సమ్మక్క, సావిత్రి, సుజాత, వరలక్ష్మి, కృష్ణయ్య, వీర్రాజు, తాటి నరసింహారావు, జయలక్ష్మి, లక్ష్మీదేవి, పద్మావతి, హరిబాబు, రవికిషోర్, ఫిలిప్, టాప్రా నాయకులు. పి.నరసింహారావు, నాగేశ్వర రావు, శ్రీనివా సరావు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసుల పరిష్కారంలో జాప్యం వద్దు

- దర్యాప్తు పురోగతిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి.. నిర్లక్ష్య అధికారులపై చర్యలు: సీపీ అంబర్ కిషోర్ ఝా





**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):**

పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించి, నాణ్యమైన దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. విధుల్లో అలసత్వం, నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో సీసీటీఎన్ఎస్ 2.0 ద్వారా కమిషనరేట్ పరిధిలోని పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తు పురోగతి, నేర నియంత్రణ చర్యలను సీపీ సమీక్షించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న పాత కేసుల్లో దర్యాప్తు జాప్యానికి కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి కేసుకు సంబంధించిన వివరాలను సీసీటీఎన్ఎస్ 2.0లో దర్యాప్తు అధికారులు ఎప్పటికప్పుడు నమోదు చేసి అప్‌డేట్ చేయాలని సూచించారు. నిందితుల అరెస్టుల్లో జాప్యం చేయొద్దని ఆదేశించారు. తీవ్రమైన నేరాలు, ఎన్‌డీపీఎస్ కేసులు, నేరాల పెరుగుదలకు సంబంధించిన కేసులు, కీలక నివేదికల పెండింగ్ అంశాలపై డీసీపీలు, ఏసీపీలు నిరంతరం సమీక్ష చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ఈ–సమన్లను కూడా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఆస్తి సంబంధిత కేసులు, చిట్‌ఫండ్, ఆర్థిక నేరాలు, సీఎంఆర్ బియ్యం అక్రమ మళ్లింపు కేసుల్లో పెండింగ్ అంశాలను సీపీ సమీక్షించారు. ఆర్థిక నేరాల్లో ఆస్తుల గుర్తింపు, స్వాధీనం, జప్తుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఆస్తుల జప్తు ప్రక్రియను తప్పనిసరిగా చేపట్టాలని ఆదేశించారు. కొత్త నేర న్యాయ చట్టాలపై ప్రతి పోలీస్ అధికారి పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల పోలీసులతో సమన్వయం చేసుకుంటూ దర్యాప్తులో అవసరమైన సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలని సూచించారు. గంజాయి, అక్రమ ఇసుక రవాణా, పేకాట, పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపు తదితర చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని సీపీ ఆదేశించారు. సైబర్ నేరాలు, సమాచార సాంకేతికతకు సంబంధించిన కేసులను నిర్ణీత కాలపరిమితిలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమానికి అధికారులు తప్పనిసరిగా హాజరై తమ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండటం తమ ప్రాథమిక బాధ్యతగా గుర్తించాలని సీపీ సూచించారు. నేరం జరిగిన వెంటనే సంఘటనా స్థలాన్ని సందర్శించి, ఫిర్యాదులను స్వీకరించి ప్రజల్లో పోలీసులపై నమ్మకం, భరోసా కలిగేలా వ్యవహరించాలని ఆదేశించారు. పోలీసుల ప్రవర్తనే పోలీస్ శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని సీపీ స్పష్టం చేశారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వకుండా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. సమావేశంలో మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్, పెద్దపల్లి డీసీపీ బి. రామ్‌రెడ్డి, అదనపు డీసీపీ కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాశ్, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్, ఇతర ఏసీపీలు, సీఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# చలో ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి

- ఆదివాసీ హక్కుల కోసం ఆగస్టు 17న ఏటూరునాగారంలో ఉద్యమ గర్జన
- కొమరం భీమ్ వైజంక్షన్ నుంచి ఐటీడీఏ వరకు భారీ ర్యాలీ



**తాడ్వాయి డిడి9 వార్త**

ఆదివాసీల హక్కులను హరించే విధానాలకు, ఏజెన్సీ ప్రాంతంలో కొనసాగుతున్న సమస్యలకు ముగింపు పలికేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 17న

ఏటూరునాగారంలో తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించనున్న చలో ఏటూరునాగారం ఐటీడీఏ ముట్టడి కార్యక్రమాన్ని చారిత్రాత్మకంగా విజయవంతం చేయాలని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గొండెం గణేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కబ్బాక శ్రావణ్ ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలంలోని గ్రామ గ్రామాన తుడుందెబ్బ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. వాల్ పోస్టర్లు, కరపత్రాల ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ, ప్రతి గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ఆదివాసీలు ఏటూరునాగారానికి తరలిరావాలని కోరుతున్నారు. ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం ఇకపై కూడా నిర్లక్ష్యం చేయరాదని నాయకులు స్పష్టం చేశారు. భూమి హక్కులు, చట్టపరమైన రక్షణ, ఉద్యోగాలు, కుల ధ్రువీకరణ పత్రాలు, పోడు భూముల పట్టాలు, ఏజెన్సీ హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు ప్రధాన డిమాండ్లు

**జీవో నంబర్ 3ను పునరుద్ధరించాలి.**

1/70 చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి. ఆదివాసులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలి. ఛత్తీస్‌గఢ్ నుంచి వలస వచ్చిన ఆదివాసీ గిరిజనులు సాగు చేస్తున్న భూములకు హక్కు పత్రాలు, పట్టాలు ఇవ్వాలి. అర్హులైన ఆదివాసీలకు కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయాలి. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలనే డిమాండ్‌పై ప్రభుత్వం చర్యలు చేపట్టాలి. ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల దీర్ఘకాలిక సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపాలి. ఆగస్టు 17న కొమరం భీమ్ వై జంక్షన్ వద్ద ఆదివాసీలు భారీగా సమీకరై అక్కడి నుంచి ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ఐటీడీఏ కార్యాలయం వద్ద ముట్టడి కార్యక్రమం నిర్వహించి, ఆదివాసీల ప్రధాన సమస్యలు, డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని ఐటీడీఏ పీవోకు సమర్పించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి బలంగా తీసుకెళ్లడంతో పాటు, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయనున్నట్లు నాయకులు తెలిపారు. "ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్కరు కాదు.. ప్రతి కుటుంబం నుంచి ఒకరు రావాలి. ప్రతి ఆదివాసీ గొంతు ఏటూరునాగారంలో వినిపించాలి. హక్కుల కోసం ఐక్యంగా కదలాలి" అని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల అధ్యక్షుడు ఆలం రాంబాబు, జిల్లా కార్యదర్శి పొడెం నర్సింగరావు, మండల కార్యదర్శి కోరగట్ల నాగేష్, ఏటూరునాగారం మండల అధ్యక్షుడు తాటి నీలాద్రి, ఉపాధ్యక్షులు కోరం సుధాకర్, శిడం రవి తదితరులు పాల్గొన్నారు.

## మన ఆరోగ్యం మన చేతుల్లోనే షార్ట్ ఫిలిం ఆవిష్కరణ

**నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**

వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రతతోనే రోగాలను నివారించవచ్చని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ తెలిపారు. గోవిందపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ మానస ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు కోకిల నాగరాజు రచించి, నిర్మించిన మన ఆరోగ్యం మన చేతుల్లోనే అనే ప్రత్యేక షార్ట్ ఫిలింను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో డిఎంహెచ్ఓ రాజశ్రీ బుధవారం అధికారికంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ డిఎంహెచ్ఓ మాట్లాడుతూ.. వర్షాకాలంలో దోమలు, కలుషిత నీటి ద్వారా సంభవించే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులపై గ్రామీణ ప్రాంత ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. దృశ్య రూపంలో ఉన్న ఈ లఘు చిత్రం ప్రజల మనస్సుల్లోకి త్వరగా తీసుకెళ్లేందుకు, వారిలో చైతన్యం నింపేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని కొనియాడారు. ప్రజలందరూ తమ ఆరోగ్యం పట్ల స్వీయ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం ఈ లఘు చిత్రంలో ప్రతిభ కనబరిచి నటించిన పాఠశాల విద్యార్థిని, ఆశా కార్యకర్తలు, వైద్యాధికారి డాక్టర్ మానస, ఈ చిత్ర రచయిత, ఉపాధ్యాయుడు కోకిల నాగరాజులను ఆమె శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.

# ములుగు జిల్లా అభివృద్ధికి మరింత వేగం

- సీఎం పర్యటనను విజయవంతం చేయాలి
- 16వ తేదీన ములుగు జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి
- తాడ్వాయి సన్నాహక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపు



**తాడ్వాయి డిడి9 వార్త**

ములుగు జిల్లాలో ఈ నెల 16వ తేదీ ఆదివారం ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా కదలాలని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. తాడ్వాయి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకిడి నరసింహామూర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల ముఖ్య నాయకుల సన్నాహక సమావేశానికి పైడాకుల అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం పర్యటన ఏర్పాట్లు, ప్రజల భాగస్వామ్యం, నాయకులు–కార్యకర్తల సమన్వయంపై ముఖ్య నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ములుగు జిల్లా పర్యటన ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, పర్యటనను ఘనంగా విజయవంతం చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా భావించాలని అన్నారు.తాడ్వాయి మండలంలోని ప్రతి గ్రామం నుంచి ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి పర్యటనకు ఘన స్వాగతం పలకాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామంలో సమన్వయంతో పనిచేసి, ప్రజలను పర్యటనలో భాగస్వాములను చేయాలని నాయకులకు సూచించారు. సీఎం పర్యటన విజయవంతం ములుగు జిల్లా అభివృద్ధికి మరింత వేగం" అనే సంకల్పంతో కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా ముందుకు సాగాలని పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని, నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, మండల ఇంచార్జి జగన్మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్రకోల్ల తిరుపతి, అధ్యక్షులు జాలపు అనంతరెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు, సహకార సంఘ అధ్యక్షులు పులి సంపత్, ముజాఫర్ తో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 24న ఏటూరునాగారంలో తుడుందెబ్బ మహా ధర్నా

### చట్టాలు అమలు చేయకపోతే ఉద్యమం ఉధృతం



**మంగపేట ఆగస్టు12డీడీ 9 వార్త**

1976 నుంచి ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయంపై పోరాడేందుకు ఆదివాసీ తుడుం దెబ్బ రంగంలోకి దిగింది. ఈ నెల 24న సబ్ డివిజన్ ఏటూరునాగారంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని మంగపేట మండల అధ్యక్షులు పూనెం ప్రశాంత్ ప్రకటించారు. ఎక్కేలా బ్రిడ్జి నుంచి ఐటీడీఏ ఏటూరునాగారం వరకు భారీ ర్యాలీ ముట్టడి ప్రధాన డిమాండ్లు జీఓ 57 ఏజెన్సీలో 100% ఉద్యోగాలు ఆదివాసీలకే వెంటనే అమలు చేయాలి జీఓ 03 ఆదివాసీ భూములు ఆక్రమించిన వారి నుంచి స్వాధీనం చేసి అసలైన వారికి ఇవ్వాలి 1/70 చట్టం ఏజెన్సీలో పకడబందీ అమలు చేయాలి ఆదివాసీల భూములు ఆదివాసీలకు ఇవాలి ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. ఇక సహించం. హక్కు కోసం రక్తం చిందినా వెనక్కి తగ్గేది లేదు పూనెం ప్రశాంత్ హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు నల్లెబోయిన లక్ష్మణ్ రావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతు 25 గ్రామాల నుంచి ఆదివాసీలు గుండెలనుంచి యువత, మహిళలు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు. జిల్లా ప్రధానకార్యదర్శి కుర్సం రమేష్, జిల్లా కార్యదర్శి సోయం ఈశ్వర్, డివిజన్ ప్రధానకార్యదర్శి పోదెం నగేష్, మండల ప్రధానకార్యదర్శి కోరేం మొగలి, వర్కింగ్ ప్రసిడెంట్ తోలేం రామకృష్ణ, సీనియర్ నాయకులు మారేబోయిన గోవర్ధన్, చీమల శ్రీను, సోషల్ మీడియా ఇంచార్జి ఎట్టి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## షేక్ గుంటూరు మస్తాన్ ను పరామర్శించిన మాజీ జడ్పీటీసీ బానోతు కొండ



**బోనకల్,ఆగస్టు 12, సాక్ష్యం:**

ఇటీవల గుండెకు శస్త్రచికిత్స చేయించుకున్న షేక్ గుంటూరు మస్తాన్‌ను మాజీ జడ్పీటీసీ బానోతు కొండ, బోనకల్ సహకార సంఘం మాజీ అధ్యక్షులు గుండపనేని సుధాకర్ రావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు స్థానికులు పరామర్శించారు.ఆయన నివాసానికి వెళ్లిన బానోతు కొండ మస్తాన్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని సాధారణ జీవితం కొనసాగించాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మస్తాన్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.ఆయన త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. పరామర్శ కార్యక్రమంలో తెల్లూరి రమేష్ గుగులోతు శ్రీను,గుగులోతు రమేష్ రంగ జనార్దన్ రావు,మరీదు శేషు,జర్పుల శివకృష్ణ, శ్రీను, షేక్ మీరా సాహెబ్. చిట్టూరి శ్రీనివాసరావు,ఉప్పర శ్రీను,అంతటి శ్రీను, గంగుల పుల్లయ్య పలువురు స్థానికులు,మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలి

### కలెక్టర్ కు వినతి.. సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):**



రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని సర్పంచ్ పల్లె ప్రతిమ పివీరావు కోరారు. ఈ మేరకు బుధవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లో కలెక్టర్ కోయ శ్రీహర్షను కలిసి వినతిపత్రాలు అందజేశారు. రత్నాపూర్ నుంచి రామగిరి ఖిల్లా వరకు రహదారి నిర్మాణానికి మంత్రి శ్రీధర్‌బాబు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ముందుగా రహదారి విస్తరణ చేపట్టి తీర్మానం చేయాలని కలెక్టర్ సూచించారు. లక్ష్మీనగర్ ప్లాట్లలో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి మంజూరైన రూ.కోటి పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామంలోని ఇతర అభివృద్ధి పనులకు కూడా నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## రైతులకు ఎరువుల కొరత రాకుండా పకడ్బందీ చర్యలు

### బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడితే కఠిన చర్యలు: కలెక్టర్ రాజర్షి షా

**డిడి9 వార్త గుడిహత్నూర్:**

జిల్లాలో రైతులకు ఎరువుల కొరత తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. బుధవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ పరిధిలోని యూరియా గోదామును, యూరియా బుకింగ్ ప్రక్రియను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గోదాములోని యూరియా నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, పంపిణీ వివరాలను పరిశీలించారు. అనంతరం యూరియా బుకింగ్ యాప్ ద్వారా రైతుల నమోదు, బుకింగ్, పంపిణీ ప్రక్రియను పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. రైతులకు సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎరువులను ఎంఆర్‌పీకే విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించినా, అక్రమంగా నిల్వ చేసినా, పక్కదారి పట్టించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.రైతులు అవసరమైన మేరకే ఎరువులు కొనుగోలు చేయాలని సూచించారు. ఎరువుల సరఫరాలో అంతరాయం లేకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. పరిశీలనలో పీఏసీఎస్ సిబ్బంది పూర్ణచందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ పాదయాత్ర



**డిడి9 వార్త గుడిహత్నూర్ :**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో బుధవారం గుడిహత్నూర్ మండల కేంద్రంలో ప్రజా చైతన్య పాదయాత్ర నిర్వహించారు. సిపిఐ జాతీయ పిలుపులో భాగంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు వివిధ వార్డుల్లో పాదయాత్ర నిర్వహిస్తూ నినాదాలు చేశారు. ప్రజా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి భవిష్యత్‌లో పోరాటాలు చేపడతామని తెలిపారు.

**హామీలు అమలు చేయాలి: ఎస్. విలాస్**

2014 ఎన్నికల సందర్భంగా బిజెపి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు ఎస్. విలాస్ డిమాండ్ చేశారు. రైతులు, కార్మికులు, మహిళలు, యువత, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సెప్టెంబర్ 1న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద భారీ ఆందోళన చేపడతామని తెలిపారు.

**స్థానిక సమస్యలు పరిష్కరించాలి: సిర్ర దేవేందర్**

గుడిహత్నూర్ మండలంలోని తాగునీరు, వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, డ్రైనేజీ, సిసి రోడ్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్ర దేవేందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ కె. ఉస్మాన్, మోహితే మారుతీ, జకీర్ ఖాన్, సుంక్య రమేష్, ఇంత్యాజ్ ఖాన్, ఎస్.డి. కుర్షిద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ముందస్తుగా ఎరువులు బుక్ చేసుకోవాలి: ఏవో భగత్ రమేష్

**డిడి9 వార్త గుడిహత్నూర్:**




రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా సులభతరంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఎఫ్ఎఫ్ఎస్ యాప్ విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చిందని మండల వ్యవసాయ అధికారి భగత్ రమేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రతి రెవిన్యూ గ్రామం నుండి ఎంపిక చేయబడిన వాలంటర్ లకు ఈ యాప్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ సందర్భంగా ఏఓ రమేష్ మాట్లాడుతూ ఈ యాప్ యందు రైతు తన ఆధార్ నంబర్ ద్వారా భూమి వివరాలు సర్వే నంబర్ వారీగా పంట సాగు వివరాలు ఈ యాప్ లో పొందుపరచాలని అన్నారు. సాగు చేసే పంట ఆధారంగా యూరియా, డిఏపి, ఎంఓపి మరియు కాంప్లెక్స్ ఎరువులను ఇంటి వద్ద నుండి బుక్ చేసుకోవచ్చు అని అన్నారు.ఎరువుల స్టాక్ కలిగిన డీలర్ల వివరాలు ఆధారంగా తమకు అందుబాటులో ఉన్న డీలర్ వద్ద బుక్ చేసుకున్న 48 గంటలలోపు ఎరువులను పొందవచ్చు అన్నారు.డీలర్ల వద్దకు వెళ్లేటప్పుడు బుక్ చేసుకున్న క్యూఆర్ కోడ్ నంబర్ చూపించిన తర్వాత డీలర్ దానిని ఈపిఓఎస్ మెషిన్ లో స్కాన్ చేసి రైతులకు ఎరువులను పంపిణీ చేస్తారని తెలిపారు. ఎరువులను పొందడానికి రైతులు తప్పనిసరిగా ఈ యాప్ ని ఉపయోగించుకోవాలని లేనియెడల ఎరువులను రైతులు పొందలేరన్నారు. ఈ యాప్ పైన సందేహాలు ఉంటే వ్యవసాయ విస్తరిన అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ గ్రామాల పరిధిలోని వాలంటీర్లు విస్తరణ అధికారులు రమణ, శృతి, దీపక్ ,సాయిరాం, వెంకట్, పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో ఇద్దరికి జైలు శిక్ష ఖరారు

### మరో 7 గురికి 10 వేల చొప్పున జరిమానా

**నిజామాబాద్ జిల్లా, జులై 12(డీడీ9 వార్త)**




మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వాహనదారులపై ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు కఠిన చర్యలు తీసుకుందని కమ్మర్‌పల్లి ఎస్సై సిహెచ్.సతీష్ తెలిపారు. మండల పరిధిలో పోలీసులు నిర్వహించిన వాహనాల తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతూ దొరికిన ఏడుగురు వ్యక్తులను ఆర్మూర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచారు. కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులకు కఠిన శిక్షలు ఖరారు చేస్తూ తీర్పు వెలువరించారు. కోర్టు తీర్పు వివరాలను ఎస్సై వెల్లడిస్తూ.. నిందితులైన ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ. 70 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. జరిమానాతో పాటు నేరం యొక్క తీవ్రతను పరిగణనలోకి తీసుకుని అందులోని ఇద్దరు వ్యక్తులకు చెరి 5 రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సిహెచ్.సతీష్ మాట్లాడుతూ..మద్యం సేవించి వాహనాలు నడపడం తీవ్రమైన నేరం. దీనివల్ల మీ ప్రాణాలకే కాకుండా రోడ్డుపై ప్రయాణించే నిరాపరాధుల ప్రాణాలకు కూడా తీవ్ర ముప్పు వాటిల్లుతుందని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై ముఖ్యంగా మద్యం మత్తులో వాహనాలు తోలే వారిపై రానున్న రోజుల్లోనూ చట్టపరంగా కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ప్రయాణికులు, వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కార్మిక హక్కుల కోసం మహేంద్ర పోరాటం

### 19వ వర్ధంతి సభలో ఏఐటీయూసీ నాయకులు

**పెద్దపల్లి బ్యూరో, ఆగస్టు 12 (డీడీ9 వార్త):**



సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా హక్కును సాధించిన మహానేత అమరజీవి కామ్రేడ్ కే.ఎల్. మహేంద్ర అని ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి పేర్కొన్నారు. బుధవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో కే.ఎల్. మహేంద్ర 19వ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కుల కోసం కే.ఎల్. మహేంద్ర దశాబ్దాల పాటు రాజీలేని పోరాటాలు సాగించి ఎన్నో చారిత్రాత్మక విజయాలు సాధించారని అన్నారు. 1984లో ఏఐటీయూసీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కార్మికుల జీవన ప్రమాణాలు, హక్కుల సాధనలో కీలక మార్పులు తీసుకొచ్చారని తెలిపారు. దేశంలోని ఇతర ప్రభుత్వ రంగ సంస్థలకు భిన్నంగా సింగరేణి కార్మికులకు లాభాల్లో వాటా సాధించడం కే.ఎల్. మహేంద్ర పోరాట ఫలితమేనని నాయకులు పేర్కొన్నారు. 2001 నుంచి సింగరేణి వార్షిక లాభాల్లో కార్మికులకు వాటా అందించే విధానం కొనసాగుతోందన్నారు. ఈ వాటా 10 శాతంతో ప్రారంభమై ప్రస్తుతం 34 శాతం వరకు చేరిందని తెలిపారు. కార్మికులకు నిర్దిష్ట శాతం లాభాలను బోనస్ రూపంలో అందించే విధానాన్ని తీసుకురావడంలో మహేంద్ర కృషి ఎనలేనిదన్నారు. దీంతో ప్రతి ఏడాది దసరా, దీపావళి సందర్భంగా కార్మికులకు గణనీయమైన లాభాల బోనస్ అందే సంప్రదాయం బలపడిందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం కే.ఎల్. మహేంద్ర సాగించిన పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తూ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఆర్జీ–1 బ్రాంచి ఉపాధ్యక్షుడు బోగ సతీష్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి రంగు శ్రీను, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గౌతం గోవర్ధన్, ఏఐటీయూసీ ఆర్జీ–1 బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ మాదన మహేష్, ప్రజా సంఘాల నాయకులు కన్నం లక్ష్మీ నారాయణ, తాళ్లపెల్లి మల్లయ్య, ఎజ్జ రాజయ్య, ఆర్జీ–1 బ్రాంచి ఆఫీస్ బేరర్లు, పిట్ కార్యదర్శులు, మైన్స్, సేఫ్టీ కమిటీ సభ్యులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీకి.. తేవాలి డిగ్రీ కళాశాల

**చర్ల, ఆగస్టు 12 (డిడి 9 వార్త)**

చర్ల మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ కు బుధవారం పిడిఎస్ యు– పివైఎల్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఏజెన్సీలో మారుమూల అడవిలో ఉన్నటువంటి చర్ల మండలంలో డిగ్రీ కాలేజీ లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఏజెన్సీ అభివృద్ధి కోసం, విద్యార్థులకు పై చదువులు చదువుకోవడం కోసం డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని ప్రగతీ శీల యువజన సంఘం–ప్రగతీ శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈరోజు చర్ల మండల పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ అంకిత్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ముసలి సతీష్ మాట్లాడుతూ రాబోయే తరానికి కాబోయే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన విద్యార్థులు ఇంటర్మీడియట్ తోనే విద్య మధ్యలో ఆగిపోతుందని ఈ ఏజెన్సీ ప్రాంతంలో డిగ్రీ కళాశాల ఉంటే చదువుకోడానికి అవకాశం ఉంటుందని అలాగే దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు కూడా ఉపయోగంగా ఉంటుందని వారు అన్నారు. చాలామంది విద్యార్థులు చర్లలో డిగ్రీ కాలేజీ లేకపోవడంతో భద్రాచలం, కొత్తగూడెం, ఖమ్మం లాంటి సుదూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి వస్తుందని వారు అన్నారు. ఇట్టి విషయంపై మంత్రులను కలిసిన, కలెక్టర్లను కలిసినా పట్టించుకోని పరిస్థితి



కావున ఇప్పుడున్న జిల్లా కలెక్టర్ అంకిత్ జోక్యం చేసుకొని చర్ల మండలంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు చేయాలని అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులు పై చదువుకునేందుకు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ ఈ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గొంది ముయ్యన్న, సంతపురి సురేష్, ప్రసాద్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కష్టకాలంలో నేనున్నానంటూ అగ్ని ప్రమాద బాధితులకు జనసేన అండ..

- **సర్వస్వం కోల్పోయిన కుటుంబానికి వంట సామగ్రి, నిత్యావసర వస్తువుల అందజేత..**

**ఆగస్టు 12: డిడి9 వార్త వెంకటాపురం.**

వాజేడు మండలం జగన్నాధపురం గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్న బాధిత కుటుంబానికి జనసేన నాయకులు మానవతా దృక్పథంతో అండగా నిలిచారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంకటాపురం జనసేన నాయకులు వెంటనే బాధిత కుటుంబాన్ని పరామర్శించి, వారికి అవసరమైన నిత్యావసర సరుకులు, వంట సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా సాయి మెస్ రంజిత్ గ్యాస్ స్టవ్, డాక్టర్ పిల్లల జయసింహ, లోడిగి రాము, జనసేన టిఫిన్ సెంటర్ వెంకట్రావు, బేతంచర్ల వంశీ సీలింగ్ ఫ్యాన్లు అందించారు. జర్నలిస్ట్ భార్గవ్ బీరువా, ఉప్పుల వంశీ, కొండూరి సురేష్ నగదు అందించి బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు. అగ్ని ప్రమాదంలో ఇంట్లోని విలువైన వస్తువులు, నిత్యావసర సామగ్రి పూర్తిగా దగ్ధం కావడంతో దిక్కుతోచని స్థితిలో ఉన్న కుటుంబానికి ఈ సహాయం తక్షణ ఉపశమనాన్ని కలిగించింది. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని జనసేన నాయకులు పేర్కొన్నారు. అనంతరం సంబంధిత మండల అధికారులను సంప్రదించిన జనసేన కార్యకర్తలు అగ్ని ప్రమాద వివరాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బాధిత కుటుంబానికి అందాల్సిన




పరిహారం, ప్రభుత్వ సహాయం, సంక్షేమ పథకాల ప్రయోజనాలు త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబం తిరిగి సాధారణ జీవితం ప్రారంభించే వరకు తమ వంతు సహకారం అందిస్తామని జనసేన నాయకులు హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న కుటుంబానికి తక్షణమే స్పందించి అండగా నిలిచిన జనసేన నాయకులు, కార్యకర్తలను స్థానికులు అభినందించారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**గుండాల ఆగస్టు 12 ( డిడి9 వార్త).**

భారతదేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గుండాల మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి గడ్డం వరుణ్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గడ్డం వరుణ్ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఏఐఎస్ఎఫ్ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఆవిర్భవించిందన్నారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి వీరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు బబ్రుద్దీన్, ప్రేమ్ నారాయణ్ భార్గవ్ తదితరుల నాయకత్వంలో విద్యార్థి ఉద్యమం రూపుదిద్దుకుందని తెలిపారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిస సంకెళ్ల నుంచి మాతృభూమికి విముక్తి కల్పించేందుకు సాగిన స్వాతంత్ర్య ఉద్యమంలో ఎందరో విద్యార్థులు వీరోచితంగా పోరాడి, తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారని అన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, దేశం బానిస సంకెళ్ల నుంచి విముక్తి పొందాలని విద్యార్థి లోకం ఉద్యమించిందని పేర్కొన్నారు. ఆ పోరాటాలే ఏఐఎస్ఎఫ్ కు ఘనమైన చరిత్రను అందించాయని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా ప్రభుత్వ విద్య పరిరక్షణ, శాస్త్రీయ విద్య, ఉమ్మడి విద్యా విధానం అమలు కోసం ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తోందన్నారు. ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు గల్లీ నుంచి ఢిల్లీ వరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతోందని చెప్పారు. తెలంగాణ రైతాంగ పోరాటం, విశాఖ ఉక్కు–



ఆంధ్రుల హక్కు ఉద్యమం, 18 సంవత్సరాలకే ఓటు హక్కు సాధన ఉద్యమం, బి.ఈడి లో బి.కం విద్యార్థులకు అవకాశం కల్పించేందుకు చేసిన పోరాటం, మలిదశ తెలంగాణ ఉద్యమం, విద్యార్థుల హాస్టళ్ల సమస్యలు, విద్యా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించిన ఉద్యమాల్లో ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించిందని గడ్డం వరుణ్ తెలిపారు. అనేక పోరాటాల ద్వారా విద్యార్థుల హక్కులను సాధించిన చరిత్ర ఏఐఎస్ఎఫ్ కు ఉందన్నారు. శాస్త్రీయ సోషలిజాన్ని గమ్యంగా, ప్రభుత్వ విద్యను, లౌకికవాదాన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడాన్ని కర్తవ్యంగా భావిస్తూ ఏఐఎస్ఎఫ్ ముందుకు సాగుతోందని అన్నారు. 90 వసంతాలను పూర్తిచేసుకుని 91వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థులు ఐక్యంగా సమరశీల పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. "చదువుతూ పోరాడుదాం.. చదువుకై పోరాడుదాం" అనే నినాదంతో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాసిర్, యశ్వంత్, షబ్బీర్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా గుట్టురట్టు

- 44 ద్విచక్ర వాహనాలు స్వాధీనం
- టీవీ9 వార్తలు అదిలాబాద్ జిల్లా ఆగస్టు 12
- ఐదుగురు దొంగలు సహా చోరీ వాహనాలు కొనుగోలు చేసిన ముగ్గురు అరెస్ట్
- తెలంగాణతో పాటు మహారాష్ట్రలోనూ వరుస చోరీలు
- వివరాలు వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ఆగస్టు 12:**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు నిజామాబాద్, మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును ఆదిలాబాద్ జిల్లా పోలీసులు రట్టు చేశారు. ఈ కేసులో ఐదుగురు దొంగలను, చోరీ వాహనాలు కొనుగోలు చేసిన ముగ్గురిని అరెస్టు చేసి, నిందితుల నుంచి 44 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వెల్లడించారు. బుధవారం ఆదిలాబాద్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు.

**ఇచ్చోడలో చోరీతో వెలుగులోకి..**

ఇచ్చోడలోని శుభాష్‌నగర్ కాలనీకి చెందిన ధరాడే బాలాజీ తన ఇంటి ఆవరణలో పార్క్ చేసిన మోటార్‌సైకిల్ ఆగస్టు 5న రాత్రి చోరీకి గురైందని మరుసటి రోజు ఇచ్చోడ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, విశ్వసనీయ సమాచారంతో దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా భారీ బైక్ దొంగతనాల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నిందితులు ముఠాగా ఏర్పడి ఇచ్చోడ, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలను దొంగిలించినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది.

**నంబర్ ప్లేట్లు మార్చి విక్రయం**

దొంగిలించిన వాహనాల నంబర్ ప్లేట్లను మార్చి ఇతరులకు విక్రయిస్తూ సొమ్ము




చేసుకున్నట్లు పోలీసులు గుర్తించారు. నిందితులు ఇచ్చిన సమాచారం ఆధారంగా వివిధ ప్రాంతాల నుంచి 44 ద్విచక్ర వాహనాలను రికవరీ చేశారు. వాటి అసలు యజమానులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో మారంపెల్లి అనిల్, షేక్ షబ్బీర్, షేక్ ముస్తాషాహిద్, మహమ్మద్ జాకీర్, మహమ్మద్ షఫీలను పోలీసులు అరెస్టు చేశారు. అలాగే చోరీ వాహనాలను కొనుగోలు చేసిన ముజాహిద్, ఇక్బాల్, కరీంలను అరెస్టు చేశారు. మరికొందరు చోరీ వాహనాలు కొనుగోలు చేసినట్లు గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**వాహనదారులు అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ**

వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలను సురక్షిత ప్రదేశాల్లో పార్క్ చేయడంతో పాటు తప్పనిసరిగా తాళాలు వేయాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సాధ్యమైనంత వరకు సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ ఉన్న ప్రాంతాల్లో వాహనాలను నిలపాలని పేర్కొన్నారు. అనుమానాస్పద వ్యక్తులు, కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

సాంకేతిక ఆధారాలను సమర్థవంతంగా వినియోగించి అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠాను పట్టుకోవడంతో పాటు 44 వాహనాలను స్వాధీనం చేసుకున్న ఇచ్చోడ పోలీసు బృందాన్ని ఎస్పీ అభినందించారు. మీడియా సమావేశంలో ఉట్నూర్ ఏఎస్పీ రుత్విక్ సాయి కొట్టె ఐపీఎస్, ఇచ్చోడ ఎస్‌హెచ్‌ఓ కె. నరేష్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# హెచ్‌ఐవి నివారణకు సమగ్ర ప్రణాళిక

**నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**

జిల్లాలోని ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, ప్రాణాంతక వ్యాధుల పట్ల చైతన్యంతో ఉండాలని స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ భుజంగరావు పేర్కొన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఐఐఈసీ పేరిట నిర్వహించనున్న రెండు నెలల అవగాహన ప్రచారాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ బి.రాజశ్రీతో కలిసి ఆయన ప్రారంభించారు. ప్రజలు తమ హెచ్‌ఐవి ముప్పు స్థితిని సులభంగా అంచనా వేసుకోవడానికి ఉపయోగపడే 'బ్రేక్ ఫ్రీ' యాప్ క్యూఆర్ కోడ్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ



మార్గదర్శకాలకు అనుగుణంగా జిల్లాలో ఎయిడ్స్ నివారణే ధ్యేయంగా ఈ సుదీర్ఘ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. హెచ్‌ఐవి పట్ల ఉన్న అపోహలను తొలగించి, అవగాహన పెంచడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా రెండు నెలల పాటు ఈ ప్రచారం ఊరూరా సాగుతుందని చెప్పారు. డిఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ వివరాలు వెల్లడిస్తూ.. ఈ ప్రచారంలో భాగంగా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. జిల్లాలోని 200 పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన తరగతులు నిర్వహిస్తామని, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో చైతన్యం తెచ్చేందుకు 200 ఎంపిక చేసిన గ్రామాల్లో సదస్సులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. యువతలో స్ఫూర్తి నింపేందుకు జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీలు, బైక్ ర్యాలీలు సైతం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో టిబి నివారణ అధికారి డాక్టర్ దేవి నాగేశ్వరి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ సికందర్ నాయక్, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ వెంకన్న, డాక్టర్ సుప్రియ, డాక్టర్ నవ్య, హెల్త్ ఎడ్యుకేటర్ గన్‌పూర్ వెంకటేష్, డిపిఎమ్ సుధాకర్, సిపిఓ మోహిజ్ అహ్మద్, సిఎస్ఓ నవీన్, స్నేహ సొసైటీ సిద్దయ్య, డిపిఓ విశాల, హెచ్ఈఓ గోవర్ధన్, నాగరాజు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది మరియు స్నేహ సొసైటీ, వర్డు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా, వైఆర్‌జీ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతల పరిరక్షణలో నిర్లక్ష్యం సహించం: సీపీ సాయి చైతన్య

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా పోలీస్ అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలిపారు. కోటగిరి పోలీస్ స్టేషన్‌లో బోధన్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి మహమ్మారిని ఉపేక్షించవద్దని, అక్రమ రవాణాదారులపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదగా వ్యవహరిస్తూ స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని అధికారులకు సూచించారు. మహిళల భద్రతకు ప్రాధాన్య తనిస్తూ జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిఘా పెంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు రోడ్డు ఇంజనీరింగ్ లోపాలను సరిదిద్దాలని, సంబంధిత హైవే అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు తోలేవారిపై, మైనర్ డ్రైవింగ్‌పై కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రతి అత్యవసర



సమయంలో ప్రజలకు డయల్ 112 సేవలు అందేలా ప్రచారం చేయాలన్నారు. రాబోయే పండుగలను దృష్టిలో ఉంచుకుని బందోబస్తు, నిరంతర వాహన తనిఖీలు చేపట్టాలని స్పష్టం చేశారు. సమావేశంలో ఏసీపీలు శ్రీనివాస్, గురునాయుడు, ఎస్‌బి, సీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్లు, ఎస్హెచ్ఓలు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుని అంత్యక్రియల సహాయం కోసం నిరసన

- అధికారులు దిగొచ్చి నగదు అందించడంతో శాంతించిన కార్మికులు

**బోధన్, నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**

బోధన్ మున్సిపాలిటీలో ఔట్‌సోర్సింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికుడు శివలింగం అనారోగ్యంతో బుధవారం మృతి చెందగా, ఆయన అంత్యక్రియల సహాయం అందించడంలో అధికారులు తాత్సారం చేయడంపై తోటి కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శివలింగం మరణవార్త తెలుసుకున్న కార్మికులు అంత్యక్రియల ఖర్చుల కోసం మున్సిపల్ అధికారులను ఆశ్రయించారు. అయితే నగదు మంజూరులో అధికారులు జాప్యం చేయడంతో తీవ్ర అసంతృప్తి చెందిన కార్మికులు టీయూసీఐ, సీఐటీయూ నాయకులకు సమాచారం అందించారు. నాయకులు మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్ ద్వారా మాట్లాడగా.. పంపిస్తామని చెప్పినప్పటికీ



సమయానికి చెల్లింపులు జరగలేదు. ఆర్డీవోతో మాట్లాడిన తర్వాతే ఇస్తామని అధికారులు చెప్పడంతో ఆగ్రహించిన కార్మికులు అంత్యక్రియలను నిలిపివేశారు. మృతదేహంతో మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టేందుకు సిద్ధమయ్యారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు తక్షణమే మృతుని ఇంటికి చేరుకుని అంత్యక్రియలకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మృతునికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారని, ఆయన భార్యకు ఔట్‌సోర్సింగ్‌లో ఉద్యోగం కల్పించాలని నాయకులు కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మృతి చెందిన కార్మికుల వారసులకు ఉద్యోగం కల్పించే అవకాశ ముందని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే మృతిచెందిన, పదవీ విరమణ పొందిన 16 మంది కార్మికుల వారసుల దస్త్రాలను సిద్ధం చేసి ఆమోదం కోసం హైదరాబాద్‌లోని ఉన్నతాధికారులకు పంపినట్లు వివరించారు. అర్హులైన వారందరికీ ఉద్యోగాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కమిషనర్ హామీతో ఆందోళన విరమించిన కార్మికులు కుటుంబ సభ్యులతో కలిసి శివలింగం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో టీయూసీఐ రాష్ట్ర నాయకుడు బి.మల్లేష్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జే.శంకర్ గౌడ్, పట్టణ కార్మిక నాయకులు బి.పర్వయ్య, గంగామణి, పోశెట్టి, గంగాధర్, భూమయ్య, రాణి, లావణ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు



**నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**

పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారానే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని కమ్మర్‌పల్లి పిహెచ్‌సి హెల్త్ సూపర్వైజర్ ఆకుల మారుతి గౌడ్ పేర్కొన్నారు. మోర్తాడ్ మండలం డోన్కల్ గ్రామంలోని ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులకు కమ్మర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్వైజర్ మాట్లాడుతూ.. ఈగలు, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం పాఠశాలలో మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించిన సిబ్బంది.. వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులకు వంటలు తయారు చేసి వడ్డించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సిబ్బంది అలేఖ్య, దివ్య, మంజుల, రాధ, సుభద్ర, పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సంక్షేమంపై కేంద్ర మంత్రితో ఎంపీ అర్వింద్ భేటీ

**నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగుల సంక్షేమం, వారి సాధికారతకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీ ధర్మపురి అర్వింద్ కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి డాక్టర్ వీరేంద్ర కుమార్‌ను న్యూఢిల్లీలో కలిశారు. నియోజకవర్గంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, సహాయక పరికరాల పంపిణీతో పాటు ప్రభుత్వ సేవల సులభతరంపై మంత్రితో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ అర్వింద్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అర్హులైన దివ్యాంగులందరికీ వీల్‌చైర్లు, వినికిడి పరికరాలు, కృత్రిమ అవయవాలు అందించేందుకు వీలుగా ప్రత్యేక అంచనా శిబిరాలను (అసెస్మెంట్ క్యాంప్స్) మరింత విస్తృతంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. దివ్యాంగులకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి అవకాశాలు మెరుగుపరచడంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజా ప్రదేశాల్లో రాకపోకలకు అనువుగా సులభతర సౌకర్యాలను కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా స్థానికంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఎంపీ విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, నిజామాబాద్ నియోజకవర్గానికి అవసరమైన సంపూర్ణ సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం: ఎస్సై సతీష్



**నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**

సైబర్ మోసగాళ్ల పట్ల గ్రామీణ మహిళలు జాగ్రత్తగా ఉండాలని కమ్మర్‌పల్లి ఎస్సై సిహెచ్.సతీష్ సూచించారు. కోనా సమందర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా సమైక్య జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకింగ్ వివరాలు తెలపవద్దని కోరారు. గంజాయి మహమ్మారికి వ్యతిరేకంగా సమాజం పోరాడాలని, గ్రామాల్లో గంజాయి విక్రయించినా, తాగినా పోలీసులకు సమాచారం అందించాలని పిలుపునిచ్చారు. మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రమాదాల బారిన పడేయవద్దని తల్లిదండ్రులను హెచ్చరించారు. సమావేశంలో ఐకేపీ ఏపీఎం కిరణ్ కుమార్, సర్పంచ్ బెజ్జారపు రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధులత శ్రీను మాట్లాడుతూ.. మహిళ సాధికారతే ధ్యేయంగా ప్రభుత్వం రుణాలు అందిస్తోందని తెలిపారు. సంఘాల ద్వారా పొందిన రుణాలు సద్వినియోగం చేసుకుని మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం సమైక్య నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా షేక్ నస్రీన్ బేగం, ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బలేరావ్ శంకర్, టీజీబీ బ్యాంక్ మేనేజర్ రాజు, ఐకేపీ సిబ్బంది, సిఎలు, విఓఎలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై అసత్య ప్రచారాలు తగవు

**నిజామాబాద్ జిల్లా, జూలై 12(డీడీ9 వార్త) :**

బడా భీంగల్ గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు చేస్తున్నారని సర్పంచ్ విష్ణువర్ధని, ఉపసర్పంచ్ శంకర్ గౌడ్ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల విమర్శలపై స్పందిస్తూ బుధవారం వారు ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామంలో ఇప్పటికే భారీగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సొంత ఖర్చుతో అంబులెన్స్ ఏర్పాటు చేసే ప్రక్రియ తుది దశలో ఉందని, నిర్వహణ ఖర్చులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. యువత సంక్షేమానికి కట్టుబడి జిమ్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలిస్తున్నామన్నారు. సర్పంచ్, ఉపసర్పంచ్‌లు చట్టబద్ధంగా సమన్వయంతో పనిచేస్తుంటే 'పెత్తనం' అని కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. ఇచ్చిన హామీలను ఎప్పుడు, ఎలా నెరవేరుస్తామో ప్రజల ముందే స్పష్టంగా చెప్తామని, అనవసర ప్రెస్‌మీట్లతో ప్రజలను గందరగోళానికి గురిచేయవద్దని కోరారు.

The imprint line should be printed legibly as Printed by Published by BATHULA KUMARA RAJA on behalf of GARUDA, printes at and published at H.No 2-86/1 PLOT NO. 26-SP, SY NO 420 sager highway, ragannaguda village, abdullapur mandal RANGAREDDY , TELANGANA- 502518